# కరీంనగర్ వార్త



గురువారం 04, ఆగష్టు 2022 | 16 పేజీలు


## స్వాతంత్ర్య వజ్రోత్సవాలు పండుగలా నిర్వహించాలి



కలెక్టర్ ఆర్వి కర్ణన్

16వ పేజీలో...

గురుకులాలు, వసతి గృహాల నిర్వహణపై

# ప్రత్యేక దృష్టి సారించాలి



16 లో..

- విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి
- మెనూ తప్పని సరిగా పాటించేలా చూడాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

విద్యార్థి దశ నుంచే

# మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

- తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి కలలను సాకారం చేయాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

2 లో..












# విద్యార్థి దశనుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు ౦3, ప్రభాతవార్త:** చదువుకు ధనిక పేద తేడాలుండవని విద్యార్థి దశనుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వెంకట్ పౌండేషన్ ఆద్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, ప్రొజెక్టర్‌ను అందజేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. విద్యార్థులు అవసరం ఉన్నంత వరకు మోబైల్ ఫోన్‌లు వినియోగంచుకోవాలని అంతకుమించి వాడవద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి వారి కళలను సాకారం చేయాలని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకుని సమాజానికి చదువుకున్న పాఠశాలకు మంచి పేరే తీసుకురావాలని పిలుపునిచ్చారు. వెంకట్ పౌండేషన్ పౌండర్ గంప వెకంటేశ్వర్లు తన స్వగ్రామమైన చంద్రంపేట పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం అబినందనీయమన్నారు. ఈ సందర్బంగా పోలీస్



శాఖ ఆద్వర్యంలో ఉచిత శిక్షణ తీసుకున్న 600 మంది అభ్యర్థులకు నోట్ బుక్స్‌ను అందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ పౌండర్ గంప వెంకటేశ్వర్లు, సిఐ సర్వర్, పాఠశాల ప్రధానోపాద్యాయులు శ్రీనివాస్, దేవేంద్ర, కౌన్సిలర్ రాజిరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధిపై సీఎం కేసీఅర్ నిర్లక్ష్యం

- రైతు బంధు, దళిత బంధు పేరుతో మోసం
- రైతుల అన్ని రాయితీలు ఎత్తి వేత
- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ౩౦ వేల కోట్లు మిగులు నిధులు
- ఈ నిధులతో ఎస్సీ, ఎస్టీలకు ౬లక్షల ఇండ్లు కట్టించవచ్చు
- దళితులు, బలహీన వర్గాలకు న్యాయం జరుగాలి - ఎమ్మెల్సి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సీఎం కేసీఆర్ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎమ్మెల్సి జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండి పడ్డాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అయన నివాసంలో బుదవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో నూతన పథకాలు ప్రవేశ పెడుతున్నాడు కాని గతంలో ఉన్న వాటిని తొలగించడం సరికాదన్నారు. రైతు బంధు ప్రవేశ పెట్టి ఎకరాన 5వేలు రూపాయలు ఇస్తున్నాడు కాని గత ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన రాయితీలు అన్ని తొలగించాడం సరికాదన్నాడు. రైతుల రుణ మాఫి,పంటల బీమ, బ్యాంక్‌లో 4శాతం వడ్డి మాపి, విత్తన రాయితి రైతలకు సంబందించిన రాయితీలు నిలిపి వేసి రైతు బందు ఇవ్వాడం ఎంత వరకు సమంజసం అన్నాడు. దళితులకు సంబందించిన నిధులు మల్లించి దళిత బందు పేరుతో టిఆర్ఎస్ కార్యకర్తలకు, బందువులకు 10 లక్షల రూపాయలు దళిత బందు పథకం కింద ఇవ్వడం సరికాదన్నారు. తెలంగాణ ఎస్సి, ఎస్టీ దేవలప్ మెంట్ పథకం కింద వచ్చిన నిదులు కర్చు చేయడంలేదని గడిచిన 8 సంవత్సరాలలో 56వేల కోట్లు వచ్చాయన్నారు. అందులో 26 వేల కొట్లు కర్చు చేయగా ఇంక 30 వేల కోట్లు మిగిలి ఉన్నాయని అనిధులను ఎస్సీ, ఎస్టీలకు ఓక్కోక్కరికి 5 లక్షల చోప్పన ఇచ్చిన రాష్టంలో 6 లక్షల ఇళ్లు కట్టించి వారికి ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వం అదిశగా ఎందుకు అలోచించడం లేదని మండి పడ్డాడు. మంత్రి కోప్పుల ఈశ్వర్ దళిత బందు దేశానికే అదర్శం అన్నాడు సరికాదని , ఇళ్లు లేక రాష్టంలో ఎందరో నానా కష్టలు పడుతున్నారని అన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తానని సీఎం కేసీఆర్ అన్నాడు, 3 ఎకరాలు భూమికి 30 లక్షలు కర్చు కాగా దళిత బందు పేరుతో 10 లక్షలతో సరిపెట్టి దళితులను కేసీఆర్ మల్లిమోసం చేస్తున్నాడని పేర్కొన్నారు. రాష్టంలో 15 శాతం దళిత జనాభ ఉంటే ఒకరికే మంత్రి పదవి ఇవ్వడం సరికాదని, రాష్టంలో 3 మంత్రి పదవులు ఇవ్వాలని పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ స్పూర్తితో దళితులకు,బలహీన వర్గాల వారిరకి న్యాయం జరుగాలన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం రైతులకు గతంలో ఇచ్చిన రాయితిలు ఇవ్వాలని , అలాగే ఇళ్లు లేని దళితులకు ప్రతి ఓక్కరికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు వడ్లూరి లక్ష్మణ్ కుమార్, టిపిసిసి అర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ కౌన్సిలర్ కళ్లపెల్లి దుర్గయ్య, నాయకులు గాజుల రాజేందర్, దర రమేష్ బాబు, రాజేందర్, రాదకిషన్ పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యం పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** హరితహారం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగానకు హరితహారం, తెలంగాణ క్రీడా ప్రాంగణాలపై ఎంపిడివోలు, జిల్లా అధికారులతో శాఖల వారీగా ఆయన సమీక్షించారు. వర్షాకాలం పూర్తయ్యేలోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేసి జియోట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లక్ష్యం మేర పూర్తి చేయాలన్నారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల స్థలాల గ్రౌండింగ్ పూర్తి కావాలన్నారు. ఆగస్టు 15 లోగా ఎటువంటి పెండింగ్ పనులు ఉండకూడదని ఆదేశించారు.

**ఓటరుగా నమోదు చేసుకోవాలి: కలెక్టర్**

ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకోవడానికి ఈ సంవత్సరం నుంచి జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా చేసుకుంటూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించడం జరుగుతుందని కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో ఓటర్ ఫారాల్లో మార్పులపై అవగాహన కల్పించారు. ఈ సంధర్బంగా ధరఖాస్తు ఫారాల గురించి వివరించారు. ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియ తప్పనిసరి కాకపోయినప్పటికీ ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలనుకునే ప్రతి ఓటరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన సూచించారు. ఆన్‌లైన్‌లో, బూత్ లెవల్ అధికారి వద్ద కొత్తగా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్, తహసీల్దార్లు సుధాకర్, వెంకట్‌రెడ్డి, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వంటావార్పుతో వీఆర్‌ఏల నిరసన

- ౧౦వ రోజుకు చేరిన నిరవదిక సమ్మె



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వీఆర్‌ఏ జేఏసీ పిలుపు మేరకు వీఆర్‌ఏ కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిల ఆద్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన వీఆర్‌ఏలకు పేస్కేలు, ప్రమోషన్లు, వారసులకు ఉద్యోగాల జీవో విడుదల చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సంధర్బంగా కరీంనగర్ అర్బన్ మండల వీఆర్‌ఏ నీర్ల రేవంత్ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డుపైనే బైఠాయించి బోజనాలు చేశారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన హామీల జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏలవి గొంతెమ్మ కోరికెలు కావన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కందుకూరి బాపుదేవ్, జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ కిన్నెర కొమురయ్య, జేఏసీ కన్వీనర్ పూరెల్ల మధు, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, డైరెక్ట్ రిక్రూట్ వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టిరవి, చందన, స్వాతి, మమత, శైలజ, సంపత్ వర్మ, గాజుల తిరుపతి, హరీష్, సురేష్, అందెరవి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కో కన్వీనర్లు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.



# జైలులో కూర రాజన్నను కలిసిన విమలక్క

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** కరీంనగర్ జైలులో ఉన్న జనశక్తి అగ్రనేత కూర రాజన్నను బుధవారం ములాఖత్ ద్వారా కలిసినట్లు ప్రజాగాయని విమలక్క తెలిపారు. హైదరాబాద్‌లో సోమవారం అదుపులోకి తీసుకున్న పోలీసులు సిరిసిల్ల జడ్జి ముందు ఆయనను సోమవారం రాత్రి ప్రవేశపెట్టారని అన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆయనను కరీంనగర్ జైలుకు తరలించారని తెలిపారు. పోలీసులు ఆయనను కలవకుండా ఇన్నర్ ములాఖత్ ఇచ్చారని ఆరోపించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి బాగా లేదని, కూర రాజన్నను బేషరతుగా విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# గంజాయి విక్రేతపై పిడియాక్ట్

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** యువతను మత్తుకు బానిసగా మారుస్తూ సమాజంలో యువత నిర్వీర్యమయ్యే విధంగా వ్యవహరిస్తున్న గంజాయి విక్రేతపై కరీంనగర్ పోలీసులు బుధవారం పిడియాక్టును అమలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువుకు చెందిన వల్లెపు మల్లేశం (20) వృత్తి రీత్యా ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి వచ్చే డబ్బులు సరిపోక సులభంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయాలు కొనసాగించాడు. పలుమార్లు పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినా తన వ్యాపకాన్ని మార్చుకోకుండా అక్రమ సంపాదనకు అలవాటుపడి గంజాయి విక్రయాలు సాగిస్తున్నాడు. కర్ణాటక నుంచి గంజాయి తీసుకువచ్చి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి శివారులో విక్రయిస్తుండగా గత నెల 27న అతనిని గంగాధర పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడు తన వైఖరి మార్చుకోకుండా తిరిగి గంజాయి విక్రయిస్తుండడంతో కరీంనగర్ జిల్లా సమక్షంలో బుధవారం నిర్బంధ ఉత్తర్వులు అందజేసి అతనిని చర్లపల్లి జైలుకు తరలించినట్లు సిపి సత్యనారాయణ తెలిపారు.



# రాజారం వద్ద రోడ్డు ప్రమాదం

- ఆర్టీసి బస్సు, లారీ ఢీ




**మల్యాల, ప్రభాతవార్త:** కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో రాజారం స్టేజి సమీపంలో బుధవారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో ఆర్టీసి బస్సు, లారీ ఢీకొని ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే మహిళ మృతి చెందగా పలువురికి త్రీవ గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసి బస్సు వరంగల్ నుంచి జగిత్యాలకు వస్తుండగా రాజారం సమీపం వద్ద లారీ ఢీకొనటంతో బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా బస్సు డ్రైవర్ క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. వెనుక సీటులో కూర్చున మహిళ ప్రయాణికురాలు ప్రమాదంలో త్రీవంగా గాయపడగా ఆమె మృతి చెందినట్లు తెలిసింది. త్రీవ గాయాలపాలైన క్షతగాత్రులను జగిత్యాల ప్రధాన ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి మాల్యాల సిఐ, ఎస్సై చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సోషల్‌మీడియాలో అసభ్యపోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు

**- రాజకీయ, మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ప్రత్యేక నిఘా**

**- గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్**

మంథని - ప్రభాతవార్త

సోషల్‌మీడియాను వేదికగా చేసుకుని ప్రజాశాంతికి భంగం కల్గించే విధంగా రాజకీయ ,మతవిద్వేషాలను రెచ్చగొట్టే వారిపైన ప్రజల్లో రెండు వర్గాల్లో వైషమ్యాలను రేకెత్తించే వారిని ఎవ్వరిని ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్ అన్నారు. బుధవారం గోదావరిఖని ఇల్లెందు క్లబ్‌లో మంథని పోలీస్ సర్కిల్ ఫరిధిలోని రామగిరి, ముత్తారం, మంథని మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీలకుచెందిన సోషల్‌మీడియా ఇంఛార్జీలతో ఆపాటు సోషల్‌మీడియాలో చురుగ్గా ఉండే వాకితో ఏసిపి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఏసిపి గిరిప్రసాద్ మాట్లాడుతూ సోషల్‌మీడియాను మంచికికాకుండా చెడుకు ఉపయోగించటం అదేవిధంగా తప్పుడు సమాచారాన్ని గ్రూపుల్లో షేర్ చేయటం గాని వ్యక్తిగత దూషణలు చేయటం గాని ప్రజజాశాంతికి భంగం కల్గించే విధంగా ప్రజల్లో రెండు వర్గాల మద్య వైషమ్యాలు రేకెత్తించే వారిని ఎవ్వరి వదిలిపెట్టేది లేదన్నారు. సోషల్‌మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలు, ఆసత్య ప్రచారాలు ఆరోపణలు చేసుకుంటూ వైరం పెంచటం అనేది వెంటనే మానుకోవాలన్నారు. లేని పక్షంలో చట్టపరంగా ఇరువర్గాలపైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. సోషల్‌మీడియాలో ఎవరైతే ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి అసభ్యకరంగా రెండువర్గాల్లో చిచ్చుపెట్టేవిధంగా పెట్టిన పోస్టులను వెంటనే తొలగించి ఫేక్ అకౌంట్లను క్లోజ్ చేయాలని ఆయన హెచ్చరించారు. కొంతమంది వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తిగత లబ్దికోసం రెండువర్గాల మద్య గొడవలు పడేవిధంగా వర్గ వైషమ్యాలు ఏర్పడే విధంగా సందేశాలను సోషల్‌మీడియాలో ఏర్పాటు చేయటం చేస్తున్నారని వారిని గుర్తించటం జరిగిందని అట్టివ్యక్తుల సోషల్‌మీడియా ఖాతాలపైన పోలీసుల నిఘా ఉంటుందని తప్పుడు సమాచారాని షేర్ చేయటం మూలంగా యువకులు పోలీసు కేసుల్లో ఇరుక్కొవలసి వస్తుందన్నారు. యువకులు బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా తప్పుడు మార్గంలో వెళ్లవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మంథని సిఐ సతీష్, మంథని, ముత్తారం, రామగిరి ఎస్సైలు ఉన్నారు. పాల్గొన్నారు.



# ద్విచక్రవాహనాల దొంగలు అరెస్టు

**5 బైక్‌లు స్వాధీనం**

**- జల్సాల కోసం చోరీలు**

**- మంథని సిఐ సతీష్**

మంథని - ప్రభాతవార్త

జల్సాల కోసం ఎంతటిపనికైన సిద్దపడే కొంతమంది యువకులు ముఠాగా ఏర్పడి పార్కింగ్ చేసిన మోటర్‌సైకిళ్లను దొంగలించి విక్రయించే వారిని మంథని పోలీసులు చాకచక్యంగా పట్టుకుని దొంగలతో పాటు మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారని మంథని సిఐ సతీష్ తెలిపారు. బుధవారం మంథని పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతనెల 27న ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులోని శివసాయి ఫంక్షన్‌హాల్ ముందు పార్కింగ్‌చేసిన రెండు మోటర్‌సైకిళ్ల చొరికిగురికాగా వీటిపైన విచారణ జరుపుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మద్యాహ్నం గంగాపురి వద్ద వాహానాలు తనికీ చేస్తుండగా ముగ్గురు యువకులు రెండు మోటరుసైకిళ్లపైన వస్తూ పోలీసులను చూసి అనుమానస్పదంగా పారిపోతుండగా పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకున్నారని ఆయన తెలిపారు. పట్టుకున న్నవారిని విచారించగా బొంతల రాజ్‌కుమార్, జనగామ రమణకుమార్, కుమ్మరి రవిందర్‌లు వారు మోటర్‌సైకిళ్లను దొంగలించినటు అంగీకరించారని ఆయన తెలిపారు. వీరు దొంగతనాలు చేసిన వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారని జల్సాల కోసం దొంగతనాలకు అలవాటుపడ్డారని ఆయన తెలిపారు. వీరివద్దనుండి వివిధ ప్రాంతాల్లో దొంగతనం చేసిన 5మోటరు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై వెంకటేశ్వర్, మహిళా ఎస్సై రాణి ఉన్నారు. కాగా బైక్‌దొంగలను పట్టుకోవటంలో శ్రమించిన సిబ్బంది సురేందర్, మహేందర్‌లను సిఐ అబినందించారు.




# మహిళల ఆర్థికాబివృద్ధికి సహాకార బ్యాంకు ద్వార రుణాలు

**- జిఎల్‌జి మహిళా గ్రూపులకు రూ.6లక్షల రుణాలు**

**- కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్**

మంథని - ప్రభాతవార్త

మహిళల ఆర్థికాభివృద్ధికి సహాకార బ్యాంకుల ద్వార రుణాలు అందజేస్తున్నట్లు మంథని కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అన్నారు. బుధవారం మంథని సహాకార బ్యాంకులో మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన మూడు మహిళా గ్రూపులకు రూ. 2లక్షల చొప్పున జిఎల్‌జి మహిళా గ్రూపులకు రూ. 6లక్షల చెక్కులను అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళా గ్రూపులకు గేదెల పెంపకంతో పాల ఉత్పత్తి చేసుకుని జీవనం సాగించటానికి మహిళా గ్రూపులకు అందజేచేసిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాల ఉత్పత్తులతో ఆర్థికాభి వృద్ధి సాధించాలని ఇలాంటి అవకాశాన్ని మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్యాంకు సూపర్‌వైజర్ దిలీప్‌కుమార్, పిఏసిఎస్ సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌ఆర్‌ఎస్‌పి కాలువ గండితో పోలాల్లోకి చేరిన నీరు

**- వెంటనే మరమ్మత్తులు చేసి పంటలను కాపాడండి**

మంథని రూరల్ - ప్రభాతవార్త

ఎస్ఆర్ఎస్‌పి డి-83కాలువ నుండి వచ్చే ఎల్-6కెనాల్‌కు కన్నాల గ్రామ శివారులో గండిపడటంతో కాలువనుండి నీరు పోలాల్లోకి చెరువుల్లోకి చేరి ఇబ్బందులకు గురిచేయటంతో పాటు పంటలు నష్టపోవాల్సి వస్తుందనీ కాలువ గండిని వెంటనే పూడ్చివేయాలని రైతులు కోరుతున్నారు. ఎల్6 కెనాల్‌కు కన్నాల గ్రామ శివారులో గండి పడటంతో కాలువ వెంట వచ్చే నీరు నేరుగా పోలాల్లోకి వెల్లటంతో నాట్లు పెట్టిన ప పోలాలు అన్ని చెరువుల్లా తలపిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఇటీవల వర్షాలతో తీవ్రంగా నష్టపోగా ప్రస్తుతం ఎల్6 కాలువకు గండి పడటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఎల్6 కెనాల్‌కు పడిన గండిని వెంటనే పూడ్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం కన్నాల రైతు గుడిసె గట్టయ్య ఆధ్వర్యంలో రైతులు ఎస్సారెస్పీ అధికారులకు వినతి పత్రం అందించారు.



# గాజులపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి గ్రామంలో బుధవారం తల్లిపాల



వారోత్సవాలను అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గర్భిణీ మహిళలకు, సీమంతం చేయటంతో పాటు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారెంగుల సుధాకర్, అంగన్‌వాడీ టీచర్ సునిత, ఆయా స్వరూపతో పాటు తల్లులు పాల్గొన్నారు.

# బోలెనాథ్ కార్బల సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరెల పంపిణీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో బోలెనాథ్ కార్బల సేవ ట్రస్ట్



తరుపున మొహరం పండుగ సందర్భంగా గ్రామ అడుపడుచులకు సొంతి మోహన్‌యోగి ఆధ్వర్యంలో బుధవారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ యోగి మాట్లాడుతూ సమాజ సేవకై నావంతు సహకారం ఎప్పటికి ఉంటుందన్నారు. ప్రజలు భక్తి భావాన్ని పెంచుకుని సమాజన సేవకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్, వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని మూడు బొమ్మల మేడిపల్లిలో బుధవారం



గ్రామపంచాయితీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని డా. వనజ, డాహరీష్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, ఎఎన్‌ంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ఏటిఎం సేవలను వినియోగించుకోవాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుజిత్‌రావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని మొగిలిపేట గ్రామంలో బుధవారం లైఫ్‌కేర్ మెడికల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాటా ఇండిక్యాష్ ఏటిఎంను కా ంగ్రెస్‌సీనియర్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్‌రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగిలిపేట గ్రామంలో ఎటీఎంను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, ఇట్టి సదావకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏటిఎం ఏర్పాటు చేసిన తోకల రాజుని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్తనారాయణ, సర్పంచ్ వనతడుపుల నాగరాజు, మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు ఎనడ్ల రాములు, ఏలేటి జలపతిరెడ్డి, మాసుల చిన్నయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విధ్యార్థుల సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మచ్చ రమేశ్

__రామడుగు, ప్రభాతవార్త:__

నేటి సమాజానికి అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక విలువలు ఇచ్చే విద్యను పాలక ప్రభుత్వాలు భ్రష్టుపట్టిస్తూ విధ్యార్థుల సమస్యలను విస్మరిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మచ్చ రమేశ్ విమర్శించారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణకు అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యావిధానం రద్దుకై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆగస్టు 26, 27, 28 తేదీల్లో



జరగనున్న ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఈ సంధర్బంగా రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను మండల కేంద్రంలో మచ్చ రమేశ్ ఆవిష్కరించారు. చదువులపై జీఎస్‌టి భారం మోపుతూ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ విద్యను ప్రైవేటీకరణ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికీ విధ్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో మచ్చ సన్నీ, మచ్చ క్రాంతికుమార్, రాజు ఆదేశ్, వంశీ, అనిల్ పాల్గొన్నారు.

## గీతకార్మికుడికి సర్వాయిమిత్రా ఫౌండేషన్ చేయూత

__రామడుగు, ప్రభాతవార్త:__

మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన ఏపూరి భూమయ్య గౌడ్ కుటుంబానికి సర్వాయి మిత్రా ఫౌండేషన్ సభ్యులు బుధవారం ఆర్థిక సహాయం చేశారు. గత నెలలో భూమయ్య వృత్తి రీత్యా తాడిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు నుంచి జారిపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ క్రమంలో నిరుపేద కుటుంబానికి చెందిన భూమయ్య గౌడ్ కుటుంబ ఆర్థిక పరిస్థితులను సింగపూర్‌లో ఉంటున్న గౌడ సంఘ సభ్యులు తెలుసుకుని సర్వాయి మిత్రా ఫౌండేషన్ ద్వారా 10216 నగదును గౌడ సంఘం అధ్యక్షుడు కొండ వెంకటయ్య చేతుల మీదుగా బాధిత కుటు



ంబ సభ్యులకు అందజేశారు. తన ఆర్థిక పరిస్థితి గమనించి సహకారాన్ని అందించిన సర్వాయి మిత్రా ఫౌండేషన్ సభ్యులకు భూమయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సుద్దాల మల్లేశం, గౌడ్ సంఘ సబ్యులు కొండ తిరుపతిగౌడ్, ముంజ లచ్చయ్య, ఏగోలపు కొము రయ్య, ఏపూరి వెంకటేశం, పొన్నం అజయ్, బుర్ర శ్రీకాంత్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## మానకొండూరులో... రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం...

__మానకొండూర్,ప్రభాతవార్త :__

మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్,వరంగల్ ప్రధాన రహదారిపై బుధవారం కాంగ్రెస్ పార్టీ ద్రోహి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ టికెట్ పైన గెలిచి స్వార్థంతో ఆర్థిక లాభాల కోసం కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి పార్టీని విడిచి వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీంద్ర చారి, ఎంపీటీసీ చలిగంటి సంపత్, బాకారపు శ్రీనివాస్, గసిగంటి సంపత్, మర్రి ఓదెలు, రమిడి తిరుమల్ రెడ్డి, కొండ్ర సురేష్, ముక్కెర సతీష్, చంద్రయ్య, పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కారించాలని మోకాళ్ళపై నిలబడి విఆర్ఎల నిరసన

__మెట్‌పల్లి - ప్రభాతవార్త :__

సమస్యలు పరిష్కారించాలని కోరుతూ విఆర్ఎ ఐక్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం,



మల్లాపూర్ మూడు మండలాల విఆర్ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గత 9రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు.. కాగా బుధవారం విఆర్ఎలు మోకాళ్ళపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్ధమైన విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని, 55సం.లు నిండిన, పై బడిన వారి కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు తకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ జెఎసి గోరుమంతుల సుధాకర్, నాయకులు పుర్రె వినోద్, రఫీ, గంగాధర్, కైలాష్, రాజేంధర్, రాజగంగారాం, రాజకిషన్, నవీన్, మూడు మండలాల విఆర్ఎలు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షల్లో 25 మంది మాల్ ప్రాక్టీస్

__కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:__

శాతవాహన యూనివర్సిటి పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షల్లో 25 మంది మాల్ ప్రాక్టీస్ పాల్పడినట్లు పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో డిగ్రీ సెకండ్ సెమిస్టర్‌లో 7గురు, 4వ సెమిస్టర్‌లో 18 మందిపై మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు వెల్లడించారు. వారందరినీ డిబార్ చేయడం జరిగిందని తెలిపారు.

## కిశోర బాలికలకు న్యూట్రిషన్ మెడికల్ కిట్స్ పంపిణీ

__రామడుగు, ప్రభాతవార్త:__

మండలంలోని వెలిచాల అనుబంధ గ్రామమైన కిష్టారావుపల్లిలో మహిళలు, పిల్లలు, వికలాంగులు వయో వృద్దుల శాఖ ఆద్వర్యంలో బుధవారం 11 నుంచి 14 సంవత్సరాల లోపు అంగవైకల్యం కలిగి ఉండి బడికి వెళ్లలేని కిశోర బాలికలకు న్యూట్రిషన్ మెడికల్ కిట్ పంపిణీ చేశారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో బాగంగా మూడు నెలలకు సరిపడా గోధుమలు నెయ్యి, ఖర్జూరం, ఐరన్ ట్యాబ్లెట్స్ అందించారు. కార్యక్రమంలో సిడిపివో కస్తూరి , ఉపసర్పంచ్ వెంకటేశ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయప్రద, ఎఎన్ఎం శారద తదితరులు పాల్గొన్నారు.



## భాస్వరాన్ని కల్గించే బాక్టీరియా వాడకంపై అవగాహన

__మల్లాపూర్ - ప్రభాతవార్త :__

మండలంలోని ముత్యంపేట గ్రామంలో భాస్వరాన్ని కల్గించే బాక్టీరియా వాడకంపై బుధవారం వ్యవసాయ అదికారి లావణ్య రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం అనేది ప్రధాన పోషకమని ఇది పంట పెరుగుదలకు, వేర్ల వృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు భాస్వరాన్ని డిఎపి కాంప్లెక్స్ ఎరువుల రూపంలో వినియోగిస్తారాని భాస్వరం పోషకాన్ని భూమిపై చల్లినప్పుడు అది మొక్కలకు అందుబాటులో కానీ రూపంలోకి మారుతుందని భాస్వరం రైతులకు రెండు విధాలుగా ఉపయోగపడుతుందని మొదటిది సాగు కర్చు తగ్గుతుందని, రెండవది నేల భౌతిక లక్షణాలను పునరుద్దరిస్తుందని తెలిపారు. ఇట్టి బాక్టీరియాను



అన్ని పంటలకు ఉపయోగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ నరేష్‌రెడ్డి, రైతులు మరిపెల్లి శ్రీనివాస్, జీవన్, చిన్నముత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల వాడకంతో సమృద్ధి పోషకాలు అందుతాయి

### -వ్యవసాయ అధికారి దీపిక

__ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :__

పచ్చిరొట్ట ఎరువుల వాడకంతో సమృద్ధి పోషకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి దీపిక తెలిపారు. బుధవారం మండల



కేంద్రంలోని పంటక్షేత్రాల్లో పర్యటించి రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు వాడటం వల్ల భూమికి కావాల్సిన పోషకాలు సమృద్ధిగా అందుతాయని భూసారం పెరుగుతందని తెలిపారు. పచ్చిరొట్ట పంటను 30నుండి 40రోజులప్పుడు పూతదశలో నేలలో కలియదున్నాలని తద్వారా నేలలో పోషకాలు సేంద్రియ పదార్థం వృద్ధి చెంది నత్రజని శాతం పెంపొందించబడుతుందని వివరించారు. దీని వలన ఒక ఎకరం భూమిలో పచ్చరొట్ట పంటను కలియదున్నడం వలన ఒక ఎకరకు సిఫారు చేసిన యూరియాలో ఒక బ్యాగు యూరియా తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ ఆధికారి నరేష్, సింగిల్ విండో చైర్మెన్ గోపి, ,నేమూరి సత్యనారాయణ, అబ్బడి రాజిరెడ్డి, దీపక్‌రాజ్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవం

__మెట్‌పల్లి అర్బన్ / మల్లాపూర్ - ప్రభాతవార్త :__

పట్టణంలోని ఇంద్రనగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను బుధవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా



సూపర్‌వైజర్ శోభారాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలో తల్లి మురిపాలు పట్టించాలని అవి బిడ్డకు మొదటి టీగా పనిచేస్తాయని వ్యాధి నిరోధకత శక్తిని పెంచుతాయన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే పట్టించాలని తల్లిపాల వలన బిడ్డకు, తల్లికి చాలా ఉపయోగాలున్నాయని తల్లిపాలు ఇవ్వడం వలన కాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. అలాగే తల్లిపాలతో బిడ్డకు ఐక్యూ పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంనగ్‌వాడీ టీచర్‌లు విజయలక్ష్మి, ఆయాలు పద్మ, ఆశవర్కర్లు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మండలంలోని వెంపల్లి, సాతారాం, గుండంపల్లి, పాతదాంరాజ్‌పల్లి గ్రామ పంచాయితీలలో బుధవారం అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గ్రామస్థులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమతంగా ఉండాలి:సింగరేణి హెల్త్ అధికారి

రామగిరి-(ప్రభాతవార్త)

వర్షకాలంలో ప్రభలి సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సింగరేణి హెల్త్ అధికారి డాక్టర్ పద్మ బుధవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో పని చేసే కార్మికులు నివసించే జోన్1,2 క్వార్టర్లలో సందర్శించిన సింగరేణి హెల్త్ అధికారి డాక్టర్ పద్మ ప్రస్తుతం వర్షకాలంలో ఆరోగ్యంగా ఉండటంకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు నిత్యం తాగే నీరు వేడి చేసి చల్లార్చి త్రాగలని, అదే విధంగా ఇంటి అవరణలో నీటి నిల్వలు లేకుండా, చెత్తను ఎప్పటికప్పుడు వ్యక్తి గతంగా శుభ్రపర్చుకోవాలని తదితర జాగ్రత్తలు దోమలు ఇంట్లోకిరాకుండా దోమతెరలు వాడాలని జ్వరంతో ఒళ్ళు నొప్పులు, విరోచనాలు వస్తే వేంటనే సంబంధిత వైద్యులను సంప్రదించాలని వివరించారు. అమె వేంట డివైసిఎం కావూరి మారుతి ఉన్నారు.



## యూనివర్సిటీ డిగ్రీ ఫలితాలలో శ్రీవాణి విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాలలో సుల్తానాబాద్‌లోని శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. డిగ్రీ ఫలితాలలో బిఎస్సీసీ, ఎంపీసీఎస్ విభాగంలో 9.03సిజిపిఏతో పి.శ్రీవాణి ప్రథమ స్థానంలో నిలవగా, బిఏం కంప్యూటర్స్ విభాగంలో 7.93సీజీపీఏతో పేరుక శ్రీవాణి, బిఎస్సిసి బీజేడీసి విభాగంలో 8.25 సిబిపిపిఏతో వేల్పుల రచనా ప్రథమ స్థానంలో నిలిచింది. వీరిని బుధవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందిస్తూ విద్యార్థులకు డిక్షనరీలు బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా శశాంక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళికాబద్ధంగా చదువుతూ రాబోవు పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ సాధించి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, ఆరెపల్లి మధు, అడిచర్ల శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## దళితులపై దాడులను ఖండించాలి

### -దళిత నాయకుల డిమాండ్...

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

రోజురోజుకు దళితులపై జరుగుతున్న దాడులను ఖండించాలని మండలంలోని దళిత సంఘాల ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. దళిత సర్పంచులు బోయిని కొమురయ్య, మేడి అందజయ్య మాట్లాడుతూ, గత నెల 31వ తేదీన మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామ సర్పంచ్ పై అదే గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణ కులస్తులు దాడి చేసినప్పటికీ ఆయనను నేటికీ అరెస్టు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నానాటికి దళితులపై దాడులు పెరుగుతున్నప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. సర్పంచ్ మీసాల అంజయ్యపై దాడి చేసిన కొమ్మెర కృష్ణారెడ్డితో పాటు దాడికి పాల్పడిన వారందరిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒక దళిత సర్పంచ్ పైనే ఇలా దాడులు జరుగుతుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇదే విషయంపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సర్పంచులు కాటిక వినోద, వడ్లూరి శంకర్, ఉప్పులేటి ఉమారాణి, ఎంపీటీసీ కవ్వంపల్లి పద్మ, నాయకులు కనకం రాములు, అలువాల శంకర్, పారునంది జలపతి పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బుధవారం తిమ్మాపూర్ మండలం రాంహనుమాన్‌నగర్, వచ్చునూర్, రేణికుంట గ్రామాల్లో బుధవారం పర్యటించారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీల్లో పాదయాత్ర చేశారు. ప్రజలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఆరోగ్యం గురించి వాకబు చేశారు. అనంతరం రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు.



## ఎల్ఎండీ గేట్లు ఎత్తిన అధికారులు

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

కరీంనగర్ దిగువ మానేరు జలాశయానికి భారీగా వరద వస్తుండడంతో ఎస్సారెస్పీ అధికారులు బుధవారం ఉదయం 11గంటలకు 4గేట్లు ఎత్తారు. 14వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు ఎస్సారెస్పీ ఎస్ఈ శివకుమార్, ఈఈ నాగభూషణం రావు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలోకి 15వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుందని తెలిపారు. ఉదయం నాలుగు గేట్లను ఫీట్ మేర ఎత్తగా మధ్యాహ్నం రెండు ఫీట్ల మేర ఎత్తారు. ఇన్‌ఫ్లో మరింత పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తుతామని పేర్కొన్నారు. మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జలాశయం పూర్తి సామర్థ్యం 24.034టీఎంసీలు కాగా 21.142టీఎంసీ నీరు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇన్‌ఫ్లో 15,637క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 14,631క్యూసెక్కులు ఉన్నట్లు వివరించారు. స్పిల్‌వే ద్వారా 11వేల క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 2,500వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు వివరించారు.

## కొనసాగుతున్న వీఆర్ఏల రిలే నిరాహారదీక్షలు

కోరుట్ల, ప్రభాతవార్త

వీఆర్ఏ జేఏసీ కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ పరిధిలోని కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాల వీఆర్ఏలు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. కాగా దీక్ష శిబిరం వద్ద గల రోడ్లను శుభ్రపరుస్తూ నిరసన చేపట్టగా, ఈ రిలే దీక్షకు కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ ఆది శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం లు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేల్ అమలు, 55సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. వీఆర్ఏలు చేపడుతున్న నిరసనకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ చైర్మెన్ గొడిసెల గంగాధర్, నాయకులు ఏనుగు రమేష్‌రెడ్డి, పులి శిరీషహరిప్రసాద్, వీఆర్ఏలు లక్ష్మణ్, వీరయ్య, మురళి, పోచయ్య, మహేష్, శేఖర్, సంపత్, అశ్విన్, నాహెదాభాను, హరీష, స్వప్న, శ్యామ్, గంగాధర్, మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.



## వెల్దిలో...సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూరు, మండలంలోని వెల్ది గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ సాయి కుమార్ భూమి పూజ చేసి పనులను



బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ సాయి కుమార్ మాట్లాడుతూ...గ్రామంలోని ఒకటో వార్డులో గ్రామపంచాయితీ నిధుల ద్వారా రూ.ఎడు లక్షల 50వేల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మిణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి గల్లీలో సీసీ రోడ్డు నిర్మాణం, దశలవారీగా చేపడతామన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెల్ది గంగారం, నగునూరు ఇంద్రప్రసాద్, గడమల్ల పద్మ ఆశయ, కార్యదర్శి సంపత్, కారోబార్ మహేందర్, రంజిత్, కనకయ్య, సుదర్శన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ రసమయి

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూరు, మండలంలోని అన్నారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రియా పాల కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర సాంస్కృతిక సారథి



చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అలాగే గ్రామ సర్పంచ్ బోట్ల కిషన్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ శేఖర్ గౌడ్, మండల టీఆర్ఎస్ నాయకులు రొడ్డ పృధ్వీరాజ్, కడకండి వీరేశం, పురం అనిల్, రామస్వామి, గడమల్ల శ్రీకాంత్, అజయ్, ఆరెల్లి గోపాల్, పాల కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ రసమయి

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన బత్తిని శ్రీనివాస్ కూతురు వివాహ వేడుకల్లో బుధవారం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామ సర్పంచ్ బోట్ల కిషన్, మండల టీఆర్ఎస్ నాయకులు పడికంటి వీరేశం, పురం అనిల్, రొడ్డ పృధ్వీరాజ్, రామస్వామి, నెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ గడువు పొడగింపు

*కథలాపూర్, ప్రభాతవార్త*

మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మరో ఆరు నెలలు పొడగిస్తూ జీఓ జారీ చేయించిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు మార్కెట్ కమిటీ పాలకవర్గం ధన్యవాదాలు తెలుపుతూ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మరో ఆరు నెలలు పొడగించిన వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపినట్లు మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు తెలిపారు.

**సీయం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత**

మండలంలోని దుంపేట్ గ్రామానికి చెందిన సుద్దాల పవన్‌కు రూ. 40వేలు, సుద్దాల శశికుమార్ రూ. 20వేలు విలువ గల సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే రమేష్‌బాబు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి కృషితో మంజూరీ కాగా జడ్పీటీసీ నాగం భూమయ్య లబ్దిదారుల ఇంటికివెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, వైస్ చైర్మెన్ నాంపెల్లి లింబాద్రి, ఎంపీటీసీ మ్యాకల రమేష్, కోఆప్షన్ సభ్యులు రఫీ, నాయకులు దేవరాజం, గంగాధర్, వేణుగోపాల్, రాజేష్, శ్రీహరి, వినోద్‌రెడ్డి, మల్లేశం, లింగం, గంగారెడ్డి, రాజేశం, శ్రీనివాస్, జలపతిలు పాల్గొన్నారు.



## పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నాం

### -- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

*మల్యాల, ప్రభాత వార్త:*

ఆపద సమయంలో నిరుపేదలకు ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పార్టీలకు అతీతంగా సహాయం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మంగళవారం మల్యాల మండలంకు చెందిన 75 మందికి 25 లక్షల 40,300 రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు తన కార్యాలయంలో అందజేశారు. అనారోగ్యంతో ఆపదలో ఉన్న ఏ ఒక్కరికి అవస్థల పాలు కాకుండా ఖరీదైన వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించి ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సహాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, రాంపూర్ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, సాగర్ రావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాధ్, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివకుమార్‌లు పాల్గొన్నారు.



## దళిత బంధు పథకంపై దుష్ప్రచారం తగదు

*మల్యాల, ప్రభాత వార్త:*

దళితుల అభ్యున్నతికి సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంపై బిజెపి నాయకులు దుష్ప్రచారం చేయడం తగదని మల్యాల మండలం టిఆర్ఎస్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు తైదల గణేష్ అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడిచిన దళితులకు ఏమాత్రం సంక్షేమ పథకాలు చేపట్టలేదని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ఏ ఒక్కటి కూడా లేవన్న విషయాన్ని గమనించాలని అన్నారు. దళిత బంధు పథకంపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, ఆధారాలుంటే బహిరంగ చర్చలకు రావాలని, మండలంలో మొదటి విడతగా గొర్రెగుండంలో దళిత బంధు అమలు జరుగుతున్న తీరును గమనించాలని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే సహించమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు మునుగూరి రాకేష్, ఉపాధ్యక్షులు ముప్పారపు శేఖర్, వార్డు సభ్యులు బొల్లారం నరేష్, యూత్ మాజీ అధ్యక్షులు అలంకార్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు గణేష్, నాయకులు మునుగూరి రంజీత్, పూదూరి చందు, మల్యాల గణేష్, సురేష్, సురేందర్, నరేందర్, సురేష్, ఆరెల్లి సురేష్ లు పాల్గొన్నారు.



## ఓదెల మండలంలో పలు గ్రామాలలో పర్యటించిన డిపిఓ సురేష్ బాబు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలో డివిజనల్ పంచాయితీ అధికారి సురేష్ బాబు బుధవారం గొపరపల్లి, కొలనూర్, ఓదెల గ్రామాలను పర్యటించారు. ఈ సందర్భంగా గొపరపల్లి గ్రామంలో స్మశాన వాటికలో మొక్కలు నాటారు. పారిశుధ్య స్టాఫ్ తనిఖీ చేసి గ్రామ సర్పంచ్ కర్క మల్లారెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శులతో గ్రామంలో పారిశుధ్యం పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే కొలనూర్ గ్రామంలో నర్సరీ, సెగ్రిగేషన్ షేడ్, గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులు తనిఖీ చేసి పారిశుధ్యంలో జరుగుతున్న పనుల తీరు మెరుగుపడాలని, గ్రామాలలో సీజనల్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిఓ వాజీద్, ఏపిఓ డి. కొమురయ్య, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




## హెడ్ కానిస్టేబుల్‌గా సుధాకర్ పదోన్నతి

### -- అభినందించిన ఎస్ఐ శీలం లక్ష్మణ్

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నల్లవెల్లి సుధాకర్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదవి ఉన్నతి ఇస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వుల ఇచ్చారని పొత్కపల్లి ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్‌గా పదవి పదోన్నతి పొందిన నల్లవెల్లి సుధాకర్‌ను ఎస్ఐ శీలం లక్ష్మణ్‌తో పాటు పోలీస్ సిబ్బంది అభినందించారు. అదే విధంగా పదోన్నతి పొందిన సుధాకర్‌ను సుల్తానాబాద్ సర్కిల్ ఆఫీస్‌లో సిఐ ఇంద్రసేనా రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డికి, సిఐ ఇంద్రసేనా రెడ్డికి, ఎస్ఐ శీలం లక్ష్మణ్‌లకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పద్మశాలీ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంక్షేమ సంఘ భవన ఆవరణలో జగిత్యాల జిల్లా పద్మశాలీ సంఘ కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది.



ఈ సందర్భంగా పద్మశాలీ సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సంఘకు సంబంధించిన ఎటువంటి ఆఫీసు లేనందున దానికి సబంధించిన స్థలం, భవన నిర్మాణం గురించి చర్చించామన్నారు. ఎమ్మెల్సీ ఎల్.రమణను కలిసి పద్మశాలీ జిల్లా సంఘ ఆఫీసు కొరకు నిధులు కేటాయించుటకు, వారితో చర్చించాలని నిర్ణయించామన్నారు. అనంతరం జిల్లా పద్మశాలీ యువజన సంఘ, మహిళా సంఘం, డివిజన్ కమిటీల ఏర్పాటుపై చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగ వెంకటేశ్వర్లు, సాంబారి ప్రభాకర్, గుంటుక విష్ణు, కేసుం సురేందర్, కటుకం శ్రీనివాస్, సుధాకర్, వీరబత్తిని శ్రీనివాస్, రాజేశం, శంకరయ్య, గడ్డం మధు, మనోహర్, ఎంబేరి నాగభూషణ్, మద్రి సహదేవ్, రాజగంగాధర్, అందె రమేష్, అశోక్, నారాయణ, నవీన్, మండల స్థాయి, గ్రామ స్థాయి పద్మశాలీ సంఘ నాయకలు పాల్గొన్నారు.

## మురికి కాల్వలో పడి బాలుడు మృతి

*రాయికల్, ప్రభాతవార్త*




మండల కేంద్రంలో మధ్యాహ్నం భారీ వర్షం కురువగా వరదనీటితో మురికి కాల్వలు ఉధృతంగా ప్రవహించాయి. కాగా ఇంటిముందు ఆడుకుంటున్న బాలుడు ప్రమాదవశాత్తు డ్రైనేజీలో జారి పడి అప్సర్ (2)అనే బాలుడు కొట్టుకొని పోయి మరణించారు. కాగా స్థానికులు బాలుని వెతికి తీయగా అప్పటికే మృతి చెందాడు. దీంతో బాలుని కుటుంబ సభ్యుల కన్నీ రుమున్నీరుగా విలపించగా కాలనీవాసులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. బాలుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, రాయికల్ మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కోఆప్షన్ సభ్యుడు

## కిష్టంపేట్‌లో వైద్యఆరోగ్య శిబిరం

*రాయికల్, ప్రభాతవార్త*

మండలంలోని కిష్టంపేట్ గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన క్షయవ్యాధి లక్షణాలు కలిగిన అనుమానిత కేసుల స్పూటమ్‌లను సేకరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వర్షకాలంలో వచ్చే సీజనల్ అంటువ్యాధులు, కలుషితనీరు దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల అవగాహన కల్పించామన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లను సందర్శించి గర్భిణీ స్త్రీలు ప్రసవానంతరం బిడ్డకు తల్లి ము ర్రు పాలు తాగించడం వల శిశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తద్వారా తల్లిబిడ్డల ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రవీణ్‌చంద్ర, హెచ్ఈఓ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ జాన స్వరూపగోపి, కార్యదర్శి వేణుగోపాల్, సూపర్‌వైజర్ చంద్రకళ, సంతోష్‌కుమార్, ఎఎన్ఎం జ్యోతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



## విఆర్ఏల సమ్మెలో వంట వార్పు నిర్వహణ

### -- పలువురు సంఘీభావం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ సంఘీభావం తెలిపి ఓదెల మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో వంట వార్పు కార్యక్రమం చేసి విఆర్ఏలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసీఆర్ ఎన్నికల ముందు విఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విఆర్ఏలకు పే స్కేల్ ఇవ్వాలని, అలాగే అర్హులైన విఆర్ఏలను విఆర్వోగా పదోన్నతి కల్పించాలని అన్నారు. 55 సంవత్సరాలు నిండిన విఆర్ఏలకు ఇచ్చిన హామీలను సిఎం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విఆర్ఏలు చీపురులతో రోడ్డు ఊడ్చి నిరసన తెలిపారు. నిరసన చేస్తున్న విఆర్ఏలకు ఓదెల మండలం డీలర్ సంఘం అసోసియేషన్ మండల అధ్యక్షులు మద్దెల నర్సయ్య ఆధ్వర్యంలో డీలర్లు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. రమేష్, ఆర్ఐ రాజేందర్, ప్రభుత్వ డాక్టర్ చక్రధర్, విఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు వెలిశాని మహేష్, జనరల్ సెక్రటరీ తాళ్ళపల్లి రాజు, ఉపాధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, భాస్కర్, రాపల్లి శ్రీనివాస్, సురేష్ తదితర విఆర్ఏలు పాల్గొన్నారు.



## చల్మెడ ఆసుపత్రి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో చల్మెడ ఆనంద రావు ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక రోగాల వైద్య విభాగ అధిపతి డాక్టర్ రాజమౌళి, చిన్న పిల్లల వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రమ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లలకు ముర్రుపాలు పట్టించడం వల్ల శరీర ఆరోగ్య రక్షణకు, పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే జీర్ణ వ్యవస్థ క్రమంగా మెరుగుపడుతుందని తెలిపారు. పిల్లలకు డబ్బా పాలు పట్టించకుండా తల్లిపాలను మాత్రమే పట్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊరడి మంజుల మల్లారెడ్డి, ఎంపిటిసి వేల్పుల నారాయణ, ఎంపిఒ సంపత్ కుమార్, డా. శేషగిరి, డా. శ్రీకాంత్, వైద్య విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి పోలీస్ సెంట్రల్ కమాండ్ కంట్రోల్‌లో కొండగట్టు ఆలయ లైవ్...!!!

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం హైదరాబాద్‌లోని పోలీస్ సెంట్రల్ కమాండ్ కంట్రోల్ పరిధిలోకి వెళ్ళింది. ఈ మేరకు గురువారం సిసి సిలో కొండగట్టు ఆలయంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల లైవ్‌ను సిఎం కేసీఆర్ ప్రారంభించినట్లు సమాచారం. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ నిధులు రూ. 20 లక్షలతో కొండగట్టు ఆలయంలో 60 సిసి కెమెరాలను ఏర్పాటు చేయగా, అక్కడి నుండి మల్యాల పోలీస్ స్టేషన్‌కు లైవ్ అనుసంధానం చేయగా, ఇక్కడి నుండి నేరుగా పోలీస్ సెంట్రల్ కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం ప్రక్రియ పూర్తి చేసినట్లు మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తెలిపారు. దీంతో కొండగట్టు ఆలయంలో సిసి కెమెరాల ద్వారా ప్రతి క్షణం సెంట్రల్ కమాండ్‌లో లైవ్ ద్వారా ప్రత్యక్షం కానుంది. కాగా మల్యాల మండలంలో బ్లాక్ చౌరస్తా, మల్యాల ఎక్స్ రోడ్, దొంగలమర్రి చెక్ పోస్ట్ వద్ద కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే వీటిని కూడా హైదరాబాద్‌కు నేరుగా అనుసంధానం చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గజ్జెల కాంతం

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి కూతురు వివాహానికి రాష్ట్ర ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ గజ్జెలకాంతం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ గజ్జెల కాంతం మాట్లాడుతూ... చూడ ముచ్చటైన ఈ జంట నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల నాయకులు బొంకురి సురేందర్, బత్తుల పాండు, మైస సాంబయ్య, రాచపల్లి వంశీ, పుల్యాల నరేష్, సలిగంటి సతీష్, రావపల్లి సాగర్, మొలుగూరి రాజేందర్, కొలుగూరి రవీందర్, రాచపల్లి శ్రీకాంత్, రాజు, అనిల్ కుమార్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలు పుట్టిన బిడ్డకు శ్రేష్టం

### -- ఎంపిపి సరోజన

శంకరపట్నం, ప్రభాత వార్త:

తల్లిపాలు పుట్టిన బిడ్డకు శ్రేష్టమని శంకరపట్నం ఎంపిపి ఉమ్మెంతల సరోజన అన్నారు. బుధవారం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగాన్‌వాడీ కేంద్రంలో చంటి పిల్లలకు అన్న ప్రసన, అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి సరోజన హాజరై మాట్లాడుతూ....మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో అంగాన్‌వాడీ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు, చిన్నారులకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇవ్వుటకు ప్రభుత్వ ప్రత్యేక చర్యలు తీసుకుందని మహిళలు రక్తహీనత తొలగించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో పాలుపంచుకొని రక్త పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. చిన్నారులకు అంగాన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అంగాన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోకిరాల కిషన్ రావు, సూపర్‌వైజర్ రాజశ్రీ, టీచర్లు విజయ, భారతి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఏఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి దర్శనానికి వచ్చిన వేములకుర్తి గ్రామానికి చెందిన భక్తుడు అలకుంట




శ్రీనివాస్ తన సెల్‌ఫోన్ ను పోగొట్టుకోగా విషయాన్ని వెంటనే కొండపైన ఉన్న పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌కి మొరపెట్టుకున్నారు. దీంతో ఏఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి సెల్‌ఫోన్ కోసం గాలించగా అట్టి సెల్‌ఫోన్‌ను బాధితుడు శ్రీనివాస్‌కు ఏఎస్ఐ అందజేశారు. తన సెల్‌ఫోన్ తిరిగి దొరికినందుకు కృషి చేసిన ఏఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు పోలీసులకు భక్తుడు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగాన్‌వాడీ టీచర్లకు గ్రోత్ కార్డులపై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

అంగాన్‌వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఆరోగ్యం



బరువు, ఎత్తు, ఎదుగుదలపై ప్రత్యేకించి ఏర్పాటు చేసిన గ్రోత్ కార్డులపై బుధవారం మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ముత్యంపేట తాటిపల్లి, పెగడపల్లి సెక్టార్ పరిధిలోని టీచర్లకు పోషణ ట్రాక్టర్ యాప్‌తో పాటు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, బాలికల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన అంశాలపై పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ మధు కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సెక్టార్ సూపర్‌వైజర్ గాజుల పవిత్ర, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ లక్ష్మణ్, గంగాధర్, రజిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు

### -- గర్భిణీలను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ సమ్మయ్య, దేశిని కోటి, కౌన్సిలర్లు బొంగోని వీరన్న, పొనగంటి సారంగం, రావికంటి రాజ్‌కుమార్, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, కుతాడి రాజయ్య, అంగాన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## - కళ్యాణ లక్ష్మీ పథకం పేదలకు వరం
## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**పెగడపల్లి - ప్రభాతవార్త :** అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం కళ్యాణ లక్ష్మీ చెక్కులు, సీఎంఆర్ చెక్కులను అబ్దిదారులకు అందజేశారు. ఆరవెల్లి గ్రామంలో పలు అభివృద్ది పనులను ప్రారంభించారు. పద్మశాలి సంఘ భవనం, మహిళ సంఘ భవనం, ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. సుద్దపల్లి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.64 లక్షలతో అభివృద్ది కార్యక్రమాలకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ పథకం సీఎం కేసీఆర్ ఆలోచనలో పుట్టిన నిరుపేద ఆడపడుచులకు పెద్దన్నయ్యల అండగా ఉంటుందన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. రాష్ట్రంలోని మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించిందన్నారు. సీఎం కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ది చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్దికై ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పునరుద్దరణ, రైతుబంధు, రైతుబీమా పథకాలు తీసుకవచ్చిందన్నారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్దికి పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు



ఆమలుతో ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్యా అభివృద్దికై పాఠశాలలో మౌలిక వసతులు, నాణ్యమైన విద్యను అందించడానికి మన ఊరు-మన బడి కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరెట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పెర్కొన్నారు. కార్యక్రమం మొదటి దశలో 9123 పాఠశాలల్లో 12 రకాల మౌళిక వసతుల కల్పనకు రూ.3497.62 కోట్లు నిధులు సమకూర్చమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పెగడపల్లి, నంచర్ల, నందగిరి సింగల్‌విండో అధ్యక్షులు వోరుగంటి రమణారావు, మంత్రి వేణుగోపాల్, క్రెభాస్కర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోరుకంటి రాజేశ్వర్ రావు, ఉప్పులంచ లక్ష్మణ్, మేరుగు శ్రీనివాస్, గాజుల రాకేష్, నేరేళ్ల నిహారిక, ఎంపిటీసీ సభ్యులు మీసాల గంగారెడ్డి, మందపెల్లి అంజయ్య, కొత్తపెల్లి రవి, అధికారులు తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపిడివో పుల్లయ్య, డిటి శ్రీనివాస్, నాయకులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, ఇరుగురాల ఆనందం, తోట మోహన్‌రెడ్డి, మాదారపు కర్ణాకర్ రావు, అన్నెమల్ల కాంతయ్య, తిర్మని నర్సింహరెడ్డి, సాయిని రవి, అజిమేరా తిరుపతి నాయక్, సోల్లేటి సంతోష్, ఇరుగరాల అజేయ్, కాశెట్టి విరేశం, నాగుల రాజశేఖర్ గౌడ్, బొమ్మెన స్వామి, జానీ పాష, షేక్ వకీల్ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ
## - ఇన్విటేషనల్ క్రికెట్ పోటీలు ప్రారంభం



**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ లోన్ యాప్‌ల పట్ల అన్ని వర్గాలకు చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషన్ వి.సత్యనారాయణ అన్నారు. ప్రజల అవసరం, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని లోన్ యాప్ల నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఆన్‌లైన్ యాప్‌ల మోసాలపై అవగాహన కల్పిస్తూ కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు నిర్వహిస్తున్న ఇన్విటేషనల్ క్రికెట్ పోటీలను బుధవారం పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్ యాప్‌లను వినియోగించకూడదన్నారు. ప్రజలను పూర్తిస్థాయిలో మోసం చేయాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు కాబడ్డాయని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లోని రాష్ట్రాల్లో మకాం వేసి ఉండి మోసాలకు పాల్పడి ఇతర దేశాలకు తప్పించుకుని పారిపోతున్నారని చెప్పారు. ఆన్‌లైన్ యాప్‌లపై కమిషనరేట్ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కొందరు స్వల్ప వ్యవధిలో రుణాలను ఆశించి అధిక వడ్డీలను చెల్లిస్తూ నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ రుణాలు, సైబర్ మోసాలకు గురైన ప్రజలు ఏమాత్రం ఆలస్యం



చేయకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ పోటీల్లో 15 జట్లు పాల్గొననున్నాయి. ప్రారంభ మ్యాచ్ కమిషనరేట్ ఎలెవన్, జిల్లా అగ్నిమాపక శాఖ జట్ల మధ్య జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్.శ్రీనివాస్ (ఎల్ అండ్ ఓ) జి.చంద్రమోహన్ (పరిపాలన), ఏసిపిలు తుల శ్రీనివాస్‌రావు, కరుణాకర్‌రావు, ప్రతాప్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వెంకన్న, ఎస్‌బిఐ జి.వెంకటేశ్వర్లు, రిజర్వు ఇన్స్‌పెక్టర్లు కిరణ్‌కుమార్, రమేశ్, సురేశ్, మురళిలతో పాటుగా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**పోలీస్ కమిషనర్ ఎలెవన్ విజయం:** బుధవారం జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో పోలీస్ కమిషనర్ ఎలెవన్ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన అగ్నిమాపక శాఖ నిర్ణీత 20 ఓవర్లలో 111 పరుగులను సాధించింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన కమిషనర్ ఎలెవెన్ జట్టు 12 ఓవర్లలో విజయ లక్ష్యాన్ని సాధించింది. పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ 29 బంతుల్లో 24, అడిషనల్ డిసిపి జి.చంద్రమోహన్ 31 బంతుల్లో 35, ఫింగర్ ప్రింట్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ 14 బంతుల్లో 35 , ఎంటివో రమేశ్ 8 బంతుల్లో 7 పరుగులను సాధించారు.

# వసతిగృహాలు ఆకస్మిక తనిఖీ



**వీర్నపల్లి, ప్రభాతవార్త :** వీర్నపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. పాఠశాల ఆవరణ, కిచెన్, నిత్యవసర సరకులు చూశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. భోజనాన్ని వండే సమయంలో జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాధకిషన్, తహసీల్దార్ తఫజుల్, ఎంపీడీవో భారతి, ఎంపీవో నరేష్, ఎస్‌వో నీలిమ, ఎంపీపీ భూల, సర్పంచి దినకర్, ఉపసర్పంచి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ ఆరోగ్య కర దీపిక బుక్ లేట్ ఆవిష్కరించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆయుష్ ఆరోగ్య కర దీపిక బుక్ లేట్‌ను కలెక్టర్ సంగీత సత్యనారాయణ తన ఛాంబర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆయుష్ డాక్టర్ శ్రీవాణి, వినయ కుమారి, శ్రీవాణి, నసీం తదితరులున్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థికి అంతర్జాతీయ చెస్‌లో అత్యుత్తమ ర్యాంక్



**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచాలని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. నగరంలోని స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్ట్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థి అంతర్జాతీయ స్థాయి చెస్ రేటింగ్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా అన్ని క్రీడలలో పాల్గొని ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. గత నెల 13 నుంచి 15 వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన ఏకగ్ర ఆల్ ఇండియా ఫ్రీడే చెస్ టోర్నమెంట్‌లో పాఠశాలకు చెందిన టి.విశాల్ తొలి ఆరు రౌండ్‌లలో రేటెడ్ క్రీడాకారులతో పోటీ పడి ఘన విజయం సాధించడమే కాకుండా అత్యుత్తమ రేటింగ్‌ను సాధించాడని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## - జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు క్లోరినేషన్ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు గోధూర్ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. కాగా ఆయనను సర్పంచ్ నేమూరి లత, పంచాయితీ కార్యదర్శి నారాయణలు శాలువతో సన్మానించారు. అనంతరం అధికారి మాట్లాడుతూ కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి నీటిని తొలగించాలని దోమల బెడద వల్ల మలేరియా,టైఫాయిడ్ వంటి జ్వరాలు సంభవిస్తున్నాయని గుర్తు చేశారు. ఆయనతో పాటు ఎంపిఒ కృపాకర్, సర్పంచ్‌లు నేమూరి లత, సోమ ప్రభాకర్, ఉపసర్పంచ్‌లు రామ్‌రెడ్డి, సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రాములోరి హుండీ ఆదాయం రూ. 6,89,977



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ హుండీలను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించగా రూ. 6,89,977 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. ఈ ఆదాయము మూడు నెలలకు ( ఏప్రిల్ 26 నుండి నేటి వరకు 20 హుండీలను లెక్కించగా ) వచ్చిన ఆదాయమని తెలిపారు. హుండీల లెక్కింపులో ఆలయ సిబ్బందితో పాటు జమ్మికుంటకు చెందిన శ్రీరామ సేవా సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ దేవాదయశాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ,అర్చకులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను బలహీనపరిచేందుకు భారీ కుట్ర

**- బిజెపి,టిఆర్ఎస్‌లది రహస్య ఒప్పందమే**

**- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కే పట్టం - మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచేందుకు శత్రువులు మిత్రులుగా మారి లోపాయికారీ ఒప్పందాలతో కుట్రలు చేస్తున్నారని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. బుధవారం కరీంనగర్‌లోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజల జీవితాలతో ఆడుతున్న ఆటలను ప్రతి భారతీయ పౌరుడు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయమని అడగని బిజెపి పదవుల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. బిజెపిలోకి చేరే నాయకులు మరొకసారి ఆలోచించుకోవాల్సిన అవసరముందని, తెలంగాణ ఏర్పాటు పట్ల వ్యతిరేకత కలిగిన అవహేళనగా మాట్లాడిన పార్టీలో ఎలా చేరుతున్నారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. మునుగోడు ప్రజలు ఉప ఎన్నిక వస్తే తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అక్కడి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇద్దరు శత్రువులు మిత్రులుగా మారి లోపాయికారీ ఒప్పందాలు, రహస్య ఎజెండాతో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఉండొద్దనే ఆలోచనతో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త ముందుకు రావాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో




బిజెపి, టీఆర్ఎస్ పార్టీలు ఆడుతున్న డ్రామాలకు చరమగీతం పాడాలంటే కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ప్రాంతీయ పార్టీకి సంబంధించిన విషయాలైతే అక్కడే నిర్ణయాలు తీసుకోవచ్చు కానీ..జాతీయ కాంగ్రెస్ పార్టీ లో కిందిస్థాయి ఎవరూ నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం లేదన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీపై ప్రతి ఒక్కరు నిందలు వేస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ వైఫల్యాల మీద కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం, డిసిసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రోన్ తో పిచికారి...రైతన్నకు దోస్త్

**- డ్రోన్ తో నానో స్ప్రే ప్రయోగం - ఐదు నిమిషాల్లో ఎకరం పిచికారి పూర్తి**

**- కొండపల్కలలో డ్రోన్ తో పిచికారికి రైతుల శ్రీకారం**

**- ఆసక్తి చూపుతున్న ఆయా గ్రామాల రైతులు**



**మానకొండూర్, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో అధునిక పద్ధతిలో తూసుకుపోతున్న తరుణంలో మరో కొత్త పద్ధతి వచ్చి చేరింది. ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగంలో మార్పులు చోటు చేసుకుంటూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. అందులో భాగంగా పంటలకు పిచికారి చేసేందుకు రైతులకు భారం అవుతున్న తరుణంలో డ్రోన్ తో పిచికారి సులభంగా మారింది. తక్కువ సమయంతోపాటు తక్కువ ఖర్చు రైతులకు డ్రోన్ తో కలిసి వస్తుంది. దీంతో రైతాంగం డ్రోన్ పిచికారిపై ఆసక్తి చూపుతున్నారు. డ్రోన్ సహాయంతో పిచికారి చేసేందుకు ఉమ్మడి జిల్లాలోని మొదటిసారిగా కొండపల్కల గ్రామానికి చెందిన రైతులు పిచికారి ప్రయోగం చేసి సక్సెస్ అయ్యారు. డ్రోన్ తో పిచికారి బాగుందని మండలంలోని మిగతా గ్రామాల రైతులు ఆసక్తి చూపుతున్నారు.

**వివరాల్లోకి వెళ్తే...:** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలోని కొండపల్కల గ్రామంలో సుమారు 3,800వెల ఎకరాలలో వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు. వ్యవసాయ పంట సాగు కోసం వ్యవసాయానికి ప్రతి పంట కు కూలి ధరలు పెరగడంతో వ్యవసాయ కూలీలకు విపరీతమైన డిమాండ్ పెరగడంతో కూలీలు కరువైనారు. వరి పంట సాగుకు నాటు నుండి మొదలుకొని, కలుపు తీయడం, ఎరువులు చల్లడం,స్ప్రే చేయడం,పంట కోత సమయంలో వరి కోసేందుకు కూడా కూలీల కొరత ఏర్పడడంతో పలువురు రైతులు మనోవేదనకు గురయ్యారు. మార్కెట్లోకి నూతనంగా వచ్చిన గరోడ ఏరోస్పేస్ డ్రోన్ ద్వారా పిచికారినీ చేసేందుకు మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన కొత్తిరెడ్డి గణపతిరెడ్డి అనే యువరైతు తన వరి పంట పొలాలకు డ్రోన్ తో నానో యూరియా ను ప్రయోగాత్మకంగా ఇటీవల తన నాలుగు ఎకరాలల్లో పిచికారి చేశారు. డ్రోన్ యంత్రం పది లీటర్ల సామర్థ్యంతో నాలుగు స్ప్రింక్‌లర్ల ద్వారా ఎకరం పొలం ఐదు నిమిషాలలో పూర్తి చేసినట్లు రైతు తెలిపారు. ఈ డ్రోన్ యంత్రం మార్కెట్లో ధర రూ.ఏడు లక్షల రూపాయల వరకు ఉంటుందన్నారు. ఈ డ్రోన్ విధానం వల్ల కూలీల కొరత లేకుండా పెట్టుబడి తక్కువ, సమయం తక్కువ తో పాటు రైతుకు డ్రోన్ పిచికారి ఎంతో సులభదాయకంగా ఉందన్నారు. డ్రోన్ తో నానో యూరియాను స్ప్రే చేయించిన పొలం బాగుందన్నారు. వ్యవసాయ రంగంలో నూతనంగా వచ్చిన డ్రోన్ తో స్ప్రే ప్రయోగం చేసి రైతు సక్సెస్ కావడంతో వివిధ గ్రామాలలోని రైతులకు డ్రోన్ స్ప్రే పై ఆసక్తి చూపిస్తున్నారు. వ్యవసాయ రంగంలో నూతరంగా వచ్చిన డ్రోన్ రైతులకు సబ్సీడీల ద్వారా ప్రభుత్వం అందజేయాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



**గరోడ ఎరోస్ప్రే డ్రోన్, తక్కువ ధరలకే మార్కెట్లో...:**

**లంబు రాజేందర్‌రెడ్డి అడ్వైజర్, డెమో ఇన్చార్జ**



గరుడ ఎరోస్ప్రే డ్రోన్ తక్కువ ధరలకే మార్కెట్లో రైతులకు అందుబాటులో ఉందని, అలాగే సోలార్ ప్యానల్ క్లీనింగ్, విత్తనాలు చల్లే డ్రోన్ యంత్రాలు, కరీంనగర్లో ఎక్సెల్ ఆటోస్ మేనేజింగ్ డైరెక్టర్ మెట్‌పల్లి ప్రదీప్ రావు రైతులకు తక్కువ ధరలకు అందించనున్నారని, డ్రోన్ యంత్రాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇచ్చిందని, రైతులు డ్రోన్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**కొత్తి రెడ్డ గణపతి రెడ్డి..: గ్రామం, కొండపల్కల**



వ్యవసాయ రంగంలో నూతన పద్ధతిలో భాగంగా మార్కెట్లోకి నూతనంగా వచ్చిన డ్రోన్ తో నానో స్ప్రే తన పంట పొలంలో పిచికారి ఇటీవల చేశామని, డ్రోన్ తో పిచికారి చేసిన పొలం చాలా బాగుందని, డ్రోన్ స్ప్రే తో ధర తక్కువ సమయం తక్కువ, రైతుకు ఎంతో లాభదాయకం ఉందన్నారు. అంతేకాకుండా ఐదు నిమిషాలలో ఒక ఎకరం పొలం స్ప్రే పూర్తి అయ్యిందన్నారు.

## రాజకీయ, మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులపై నిఘా



**- గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాజకీయ, మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులపై నిఘా ఉంటుందని గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ అన్నారు. గోదావరిఖనిలోని సింగరేణి ఇల్లందు క్లబ్‌లో మంథని, ముత్తారం, రామగిరి మండలాలలోని అన్ని పార్టీల సోషల్ మీడియా ఇన్‌ఛార్జిలను, యాక్టివ్‌గా ఉండే వ్యక్తులకు ఎసిపి బుధవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలను వేదికగా చేసుకొని ప్రజాశాంతికి భంగం కలిగించిన, ప్రజల్లో, రెండు వర్గాల్లో వైషమ్యాలు రేకెత్తించిన ఎవ్వరిని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు అన్ని వర్గాల వారు పోలీసులతో సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచారం షేక్ చేసే ముందు సరైంది కాదా... చూసుకోవాలని, తప్పుడు సమాచారం షేర్ చేసి యువకులు కేసుల పాలై వారి భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని సూచించారు.

## ఆదివరహ స్వామి జయంత్యుత్సవాలకు మంత్రికి ఆహ్వానం



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** ఈ నెల 8 నుంచి జరుగనున్న కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరహా స్వామి జయంతి ఉత్సవాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులను శ్రీ ఆదివరహా స్వామి ఆలయ చైర్మన్ తనయుడు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనగంటి రామారావు, ఆలయ ఈవో కాంత రెడ్డి, ఆలయ అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులు ఆహ్వానించారు. ఈ మేరకు కరీంనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కాగా ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ వారికి తెలిపినట్లు చెప్పారు.

## దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న సిఎం కెసిఆర్ పాలన

**- తెరాసా జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశానికే ఆదర్శంగా సిఎం కెసిఆర్ పాలన నిలుస్తుందని తెరాసా జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో పలు పక్షాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరరారు. వారికి ఎమ్మెల్యే చందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలకు, ఆయన ముందు చూపు ప్రణాళికలకు ఆకర్షితులయ్యే టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. రామగుండంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఈ ప్రాంతాన్ని సమష్టిగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు గుప్పించిన, నిరాధారమైన ప్రచారాలు చేసినప్పటికీ ప్రజలు నమ్మరని అన్నారు. ఉద్యమకారులు ఎవరో, రాజకీయ పదవుల కోసం పని చేసింది ఎవరోనని ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఉద్యమకారులు న్యాయంగా పని చేస్తారని, ఇప్పటికీ, ఎప్పటికీ రాబోఏ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ ఒక ఎదురు లేని రాజకీయ శక్తిగా ఏర్పాటు కావడంలోసందేహం లేదని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, నాయకులు బొడ్డు రవీందర్, నారాయణ దాసు మారుతి, మెతుకు దేవరాజ్, పర్లపల్లి రవి, పిల్లి రమేష్, తోకల రమేష్, చిన్నమూల విజయ్, వీరాలాల్, బొడ్డు మహేందర్ తదితరులున్నారు.

## విస్తృతంగా రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమాలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. గోదావరిఖని ఆర్టీసీ డిపోలో రామగుండం ట్రాఫిక్ ఎసిపి బాలరాజు, సిఐ ప్రవీణ్ కుమార్, డిపో మెనేజర్ మల్లేష్‌లు రహదారి భద్రత, ట్రాఫిక్ నియమ, నిబంధనలపై ఆర్టీసీ కార్మికులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ గోదావరిఖని టిజంక్షన్ వద్ద రాజీవ్ రహదారిపై నిబంధనలు పాటిస్తున్న వాహనదారులకు గులాబీ పూలను అందజేసి అభినందించారు. పెఓద్దపల్లి పట్టణ కేంద్రంలో ఆటో వ్యాన్, క్యాబ్ డ్రైవర్లకు ఎసిపి బాలరాజు స్థానిక బస్టాండ్ సమీపంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. రామగుండం ఎన్టీపీసీ ఎఫ్‌సిఐ క్రాస్ వద్ద రామగుండం సిఐ కణతల లక్ష్మినారాయణ, ఎస్ఐ జీవన్ ఆధ్వర్యంలో నిబంధనలు పాటిస్తున్న వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి అభినందించారు.

## ముగ్గుతో వీఆర్ఏల వినూత్న నిరసన



ప్రభాతవార్త, ఇల్లందకుంట:
వీఆర్ఏ జేఏసి చైర్మన్ బైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. 10వ రోజు సమ్మెలో భాగంగా వీఆర్ఏలు సమ్మె శిబిరం ప్రాంగణం ముందు పేస్కేల్ ముగ్గు వేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఏ జేఏసి ఉపాధ్యక్షులు పంజాల జనార్ధన్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మండల వీఆర్ఏ జేఏసి ఉపాధ్యక్షులు పంజాల జనార్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన హామీల మేరకు వీఆర్ఏల పేస్కేల్ జీవో, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలను చేపట్టాలని ఇట్టి జీవోలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల ప్రధాన కార్యదర్శి బైరుమల్ల సంపత్, కోశాధికారి దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, ఇతర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

### జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



ప్రభాతవార్త, ఇల్లందకుంట:
రాష్ట్రంలో రోజు రోజుకు న్యాయవాదుల మీద దాడులు హత్యాకాండలు జరుగుతున్న పరిస్థితులు అత్యంత దారుణమని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు న్యాయవాదుల మీద దాడులు హత్యాకాండలు జరుగుతున్న పరిస్థితులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని అలాగే ప్రభుత్వాలు న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎంపిఎస్ రాష్ట్ర కన్వీనర్ సరిగొమ్ముల మనోహర్, సోమిడి తిరుపతి, సప్పిడి రవి, రాజు, హరీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలికలకు పౌష్టికాహారం కిట్ల పంపిణీ



చందుర్తి, ప్రభాతవార్త.
మండలంలోని 11 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల లోపు దివ్యాంగ బాలికలకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 8 మంది దివ్యాంగ బాలికలకు చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్ చేతుల మీదుగా కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ, ఎంపిడిఓ రవీందర్, పోషణ అభినయ్ కో ఆర్డినేటర్ రాజకుమార్, చందుర్తి అదనపు వైద్యాధికారి పావని, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, లబ్ధిదారులున్నారు.

## పదోన్నతి పొందిని సిబ్బందికి సన్మానం




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన సిబ్బందిని రామగుండం ట్రాఫిక్ ఎసిపి బాలరాజు, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్‌లు అభినందనలు తెలియజేస్తూ బుధవారం ఘనంగా సన్మానించారు. ఇదే విధంగా విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల నుంచి మన్ననలు అందుకోవాలని సూచించారు. ప్రజలు పోలీసులపై ఉంచిన నమ్మకానికి తగ్గట్లుగా పని చేయడంతోపాటు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు కమలాకర్, రాజేందర్ ఉన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయించండి




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త
తమ స్థలంలో కొంత మంది వ్యక్తులు అక్రమంగా చేపట్టి నిర్మాణాన్ని నిలిపివేయించి తమకు న్యాయం చేయాలని కోరుతూ పెద్దపల్లికి చెందిన మందల కిషన్ రెడ్డి అనే వ్యక్తి సంబంధిత అధికారులను కోరారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. వివాదంలో ఉన్న తమ భూమిని ఇప్పిస్తానని చెప్పి వామపక్ష పార్టీకి చెందిన నేత ఒకరు తమను మోసం చేశాడని వాపోయారు. కోర్టులో కేసు నడుస్తున్నప్పనటికీ తమ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు కల్పించుకొని నిర్మాణాన్ని నిలిపివేసి తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో తమకు ఆత్మహత్యే శరణ్యమని గోడు వెళ్లబోసుకున్నాడు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్వప్న, సుకన్య, కవిత, క్రిష్ణకుమారి, వకులాదేవి, తదితరులున్నారు.

## సమస్యలపై నిలదీసిన సభ్యులు

### వాడివేడిగా సాగిన చందుర్తి మండల సభ

చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. చందుర్తి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి బైరగోని లావణ్య అధ్యక్షతన సమావేశం బుధవారం జరిగింది. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటే తూతూ మంత్రంగా వ్యవసాయాధికారులు పంటలను పరిశీలించారే తప్పా పంటలకు ఎంత నష్టం జరిగిందని, సర్వే ఎందుకు చేయడం లేదని వ్యవసాయాధికారులను నిలదీశారు. మండలంలోని అన్ని రగామాల్లో దళిత బంధుల లబ్ధిదారుల ఎంపిక చేసి ఒక జోగాపూర్లో ఎందుకు ఎంపిక చేయలేదని, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్ అధికారులను నిలదీశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య ఉందని ఎన్నిసార్లు ఫోన్ చేసినా సెస్ ఎఈ పట్టించుకోవడం లేదని, ప్రజాప్రతినిధులు వాపోయారు. మండల సభకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి సమావేశంఅలో తీర్మాణం చేస్తున్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అలాగే పలు అంశాలపై సభలో అధికారులు ఏజెండా చదవగా సంబంధిత అధికారులు కూడా నిలదీశారు. సమావేశంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్‌లు మాట్లాడుతూ... అధికారులు చిత్తశుద్ధితో పని చేసి ప్రజాప్రతినిధులకు సహకరించాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, పంచాయతీ రాజ్ ఎఈ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ, ఐకెపి ఎపిఎం రజిత, చందుర్తి వైద్యాధికారి పావనితోపాటు వివిధ శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలున్నారు.



## ఎలిగేడు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గం ఏకగ్రీవం



ఎలిగేడు,ప్రభాతవార్త :
అధ్యక్షులు సబ్బు మల్లయ్య, ఉప అధ్యాక్షులు సబ్బు శ్రీధర్,సెక్రటరీ మేకల రవికిరణ్, డైరెక్టర్‌గా సబ్బు శంకర్, చొప్పరి మల్లయ్య, సబ్బు లక్ష్మణ్, పోతుగంటి సురేష్, చొప్పరి ఓదెలు,కిసారి చంద్రయ్యలను డైరెక్టర్లుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,గ్రామ సర్పంచ్ మడ కొండల్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి





కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :
ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని కాల్వశ్రీరాంపూర్ ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ రెండవ విడత ఎఫ్ఎల్ఎన్ (తొలి మెట్టు) ఉపాధ్యాయల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లల్లో కనీస సామర్థ్యాలు,పాఠ్యాంశమాధారిత అభ్యసన ఫలితాల సాధన కోసం ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన శాస్త్రీయ విద్యా విధానం అమలు చేస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. కోర్స్ కోఆర్డినేటర్ యర్రా రమేష్, పరిశీలకులు సుదర్శనం,కూకట్ల తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, అదంతా ప్రజల సొమ్ము అనే విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు మర్చిపోకూడదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విశేష బోధనా అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని,ప్రైవేట్ మోజులో పడి తమ కష్టార్జిత సొమ్మును వృథా చేసుకోకూడదని వారు పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం డీఆర్పీ ఈర్ల సమ్మయ్య 1 నుండి 5 తరగతుల తెలుగు భాషా సామర్థ్యాలు సాధన, వార్షిక,వారాంతపు, పీరియడ్ ప్రణాళికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీలు ఈర్ల సమ్మయ్య, కె.స్వప్న, గుంటి వేణుగోపాల్,కె.దేవేందర్,సీఆర్పీ కుంట కుమారస్వామి, మండలంలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,ఎమ్మార్సీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతీ ఒక్కరూ పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల రహిత సమాజం

పాలకుర్తి, ప్రభాతవార్త.
ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతీ ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాల రహిత సమాజం ఏర్పడుతుందని బసంతనగర్ ఎస్ఐలు ఎ.మహేందర్, కె.శివానీ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బసంతనగర్‌లోని కేశోరాం సిమెంట్ ప్యాక్టరీలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలపై వారు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని అన్నారు. ద్విచక్ర వాహనాలపై త్రిపుల్ రైడ్ చేయవద్దని, ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద, సిగ్నల్స్ వద్ద నిబంధనలను అతిక్రమించరాదని అన్నారు. మితిమీరిన వేగంతో వాహనం నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, జరిమానాలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో కేశోరాం ఫ్యాక్టరీ సిబ్బంది, కార్మికులున్నారు.

## బిజెపి నాయకుడు రాజుపై దాడిని నిరసిస్తూ

### - మున్సిపల్ కార్యాలయంలో పార్టీ నాయకుల దర్నా

*సిరిసిల్ల టౌన్, ఆగస్టు 03, ప్రభాతవార్త :*

బిజెపి నాయకుడు మోగిలి రాజుపై మున్సిపల్ సిబ్బంది దాడి చేయడాని ౽ నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయ



ఆవరణలో దర్నాకు దిగారు. బుదవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలుపుతూ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా పట్టణ అద్యక్షుడు అన్నల్‌దాస్ వేణు మాట్లాడుతూ మోగిలి రాజు వృత్తిరీత్యా పందులు తెచ్చేందుకు రాజీవ్‌నగర్‌కు వెళ్లగా అక్కడకు వచ్చిన మున్సిపల్ సిబ్బంది కమిషనర్, స్థానిక కౌన్సిలర్ ప్రొద్భలంతో దాడి చేసి గాయపర్చారని తెలిపారు. దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడి చేసిన సిబ్బందిపై హత్యయత్నం కేసు నమోదు చేసి ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి గొడవలు జరుగకుండ పోలీసులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, కౌన్సిలర్ గూడూరి బాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాష్, నాయకులు రాజాసింగ్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర విష్ణు, ఓబిసి రాష్ట్ర నాయకులు బర్కం నవీన్ యాదవ్, శీలం రాజు, జంపరాజు, వంగ అనిల్, ఎనగంటి నరేష్, చొప్పదండి అంజన్న, గాజుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పూటకో మాట మార్చే ముఖ్యమంత్రి

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి పూటకో మాట మారుస్తూ జనాలను ఆగం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు భూత శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు జనార్ధన్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవరం వీఆర్ఏల దీక్షకు సంఘీభావం తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా ప్రకటన ఇచ్చి వీఆర్ఏలను సీఎం మోసం చేస్తున్నాడని ఆరోపించారు. వెంటనే వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంతయ్య, శ్రీను, తిరుపతి, శ్రీనివాస్, రాకేష్, లింబ్యానాయక్, దేవేందర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకి సన్మానం

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*

వీర్నపల్లి మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గూడ అపూర్వను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఆమెను శాలువతో సత్కరించి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు జనార్ధన్, నాయకులు కాంతయ్య, రాకేష్, దేవయ్య, తిరుపతి, శ్రీను, శ్రీనివాస్, లింబ్యా



## కేజీబీవీ సమీస్యలు పరిష్కరించాలి

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*

వీర్నపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని బసపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొమురయ్య అన్నారు.



బుధవారం పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. భారీ వర్షలకు వాగు ఉప్పొంగితే రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. మహిళా ఉపాధ్యాయులు మోకాళ్ల లోతులో రోజు వాగు దాటుతున్నారన్నారు. పాఠశాలకు నిత్యవసర సరకులు చేరవేయడం కత్తిమీద సాములా మారిందన్నారు. ప్రహరీ, వీధిదీపాలు, నీటి సమస్యలు ఉన్నాయన్నారు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నాగరాజు, ప్రధానకార్యదర్శి గజ్జెల ప్రశాంత్, భీక్యానాయక్:, తిరుపతి, గణేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*

విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి



చేయాలని డీఈవో రాధాకిషన్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తొలి మెట్టు శిక్షణ తరగతులను బుధవారం తనిఖీ చేశారు. చిన్నారుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో సర్పంచి దినకర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రవి, పూర్ణచందర్, అరవింద్, బాలకిషన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నగదు పంపిణీ

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*

వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన కారోబార్ శ్రీనివాస్ ఇళ్లు వర్షానికి



నేలమట్టం అయ్యింది. బాధిత కుటుంబానికి మంజూరైన రూ. 3200 నష్టపరిహారాన్ని బుధవారం ఎమ్మార్వో తఫజుల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దినకర్, ఎంపీటీసీ అరుణ్, ఉపసర్పంచి రవి, నాయకులు లింగం, నాగరాజు, శ్రీనివాస్, మల్లేశం, చిరంజీవి, దేవరాజు, శ్రీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కూల్చివేత పనులు ప్రారంభం

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*

వీర్నపల్లి మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాల పురాతన భవనాల తొలగింపును బుధవారం ప్రారంభించారు. అత్యధునిక హంగులతో నూతన భవన నిర్మాణానికి ప్రతిమా ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో సర్పంచి దినకర్, ఎంపీటీసీ అరుణ్, ఉపసర్పంచి రవి, ప్రధానోపాధ్యాయుడు రవి, ఎంపీపీ భూల తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాలలో అభివృద్ధి పనుల పరిశీలన

*వీణవంక, ప్రభాత వార్త:*

డిఆర్‌డివో పిడి అసిస్టెంట్ అధికారి జి. సంధ్యారాణి వీణవంక మండలం ఎలాబాక గ్రామంలోని తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంతో పాటుగా



అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న నూతన చెరువు నిర్మాణం పనులు, మొక్కలు నాటిన ప్రదేశంలు, కోర్కల్ గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం, మొక్కలు నాటిన ప్రదేశం సందర్శించి సిబ్బందికి వీరి యొక్క సలహాలు, సూచనలు అందించారు. అనంతరం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉపాధీ హామీ పథకంకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కె. శ్రీనివాస్, మండల పరిషత్, అభివృద్ధి అధికారి ప్రభాకర్, మండల పంచాయితీ అధికారి గట్టు స్వామి, అదనపు కార్యక్రమ అధికారి జె. బిక్షపతి, కె. వెంకటేష్, సాంకేతిక సహాయకులు, సంబంధిత గ్రామపంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీగా ఎల్లవేణి శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవాసమితి పెద్దపల్లి



నియోజవకర్గ ఇంచార్జీగా నాంసాని పల్లి గ్రామానికి చెందిన ఎల్లవేణి శ్రీనివాస్ ముదిరాజ్‌ని నియమించారు. నియామక పత్రాన్ని గజ్వేల్‌లో రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి పెద్దపల్లి ఇంచార్జీగా నియమించడం సంతోషంగా ఉందని అందుకు సహకరించిన ముదిరాజ్ కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జనాభా ప్రాతిపాదికన అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్ కులస్థుల సాధనకు శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వీరవేణి రమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వీరవేణి రాజు, ఉపాధ్యక్షులు కందుల రాజు, కోశాధికారి ఈరవేణి శంకర్, నూనె కొమురయ్య, నేదురు మల్లయ్య, నూనె పైడి తదితర ముదిరాజ్ సంఘం కులస్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రానికి చెందిన దాసారపు రాజమ్మ, మర్రి రవిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తమ ప్రతినిధుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ఒక్కొక్కరికి 5వేల రూపాయలను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్, అమృత ప్రభాకర్, లోకేష్, రాజేష్, ఉగేందర్, కుమార్, రాకేష్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



# పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుంది...

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో పదోన్నతి పొందిన సిబ్బందికి పదోన్నతి చిహ్నం అలంకరించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదిలాబాద్ వ్యాప్తంగా 12 మంది పోలీసు కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. సీనియార్టీ ప్రకారం బాసర జోన్ పరిధిలో మొత్తం 23 మందికి పదోన్నతి లభించగా అందులో 12 మంది ఆదిలాబాద్ చెందినవారు ఉండడం సంతోషకరం. జి.భవిత, కె. అడెల్లు, జి. గోవింద్‌రావు, టి. ప్రభాకర్, కె. రాములు, ఎల్ కిష్టయ్య, ఎన్ సంతోష్, జె. రమేశ్, జె. దేవిదాస్; మహమ్మద్ అజాజుద్దీన్, కె.భీమ్రావు, ఎల్ శ్రీనివాస్ వీరికి 1996 బ్యాచ్‌కు సంబంధించిన కానిస్టేబుల్స్. ఈకార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత పాల్గొన్నారు.

**భారతదేశ ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలి..**

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ వరకు ఈనెల 15వ చేరుకునేలా 40 మంది సిబ్బందితో 20 మోటార్



సైకిల్‌లతో బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఈర్యాలీ ఉన్న ఆదిలాబాద్ పట్టణంలోకి ప్రవేశించి బుధవారం మహారాష్ట్రానికి బయలుదేరింది. ఈర్యాలీకి ఆదిలాబాద్ జిల్లా పోలీస్ తరపున జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ ర్యాలీలో దక్షిణ భారతదేశం నుంచి సౌత్ సెంట్రల్ రైల్వే, సదరన్ రైల్వేస్, సౌత్ వెస్ట్ రైల్వేస్, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేస్, ఈస్ట్ కోస్ట్ ఈఐదు రైల్వే జోన్‌ల నుంచి 4 బైకులు 8 మంది సిబ్బందితో మొత్తం 20 బైకులు, 40 సిబ్బందితో ఈ ర్యాలీ కొనసాగుతుంది. ఈర్యాలీలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుల్స్, ఒక ఏఎస్సై, నలుగురు ఎస్సైలు (ఇద్దరు మహిళ ఎస్సై)లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది పోలీసులు, రెండవ పట్టణ సీఐ కె. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సై ప్రిలిమనరీ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..**

ఎస్సై ప్రిలిమనరీ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో



గల సమావేశ మందిరంలో ఈనెల 7న నిర్వహించబోయే ఎస్సై పోస్టుల నియామక ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్, అబ్జర్వర్; బయోమెట్రిక్ నిర్వహణ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సై ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు అన్ని రకాలుగా పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 3554 మంది ఎస్సై అభ్యర్థులు ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎనిమిది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈపరీక్ష ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి లోటు పాట్లు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు, ఎస్ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ ఉమేందర్, సీఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

**- కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్**

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త



వీఆర్‌ఏల సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్

వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట 10 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చాలీ చాలని వేతనం ఇస్తు రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. న్యాయమైన వీఆర్‌ఏల డిమాండ్ల సాధనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆయన వెంట యూత్ నాయకులు అంకుర్ శ్రీనివాస్, కొయ్యలక్కర రాజేష్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# హరితహారం మొక్కల పంపిణీ

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

హరితహారంలో భాగంగా బుధవారం లక్షెట్టిపేట పురపాలక సంఘం పరిధిలోని వార్డ్‌నెం.2 ఇటిక్యాలలో ఇండ్లలో పెంపకానికి పూలు,పండ్ల మొక్కలను మున్సిపల్ చైర్మన్ సల్మాన్ కాంతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, వార్డ్ కౌన్సిలర్ గండికొప్పుల ఉమాదేవి కిరణ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గండికొప్పుల కిరణ్, మున్సిపల్ ఈఈ కట్ల రాకేష్, టికెహెచ్‌హెచ్ సూపర్‌వైజర్‌లు వేణు, వార్డు ఆఫీసర్ సందిప్, ఎంఈపిఎంలార్‌పి పురుషోత్తం, ఓబి పద్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికి 5 మొక్కలు పంపిణి చేశారు.





# రామగుండం ఇంచార్జి సిపిగా వి. సత్యనారాయణ

మంచిర్యాల, ప్రభాతవార్త

రామగుండం ఇంచార్జి పోలీష్ కమిషనర్‌గా కరీంనగర్ సిపి వి. సత్యనరాయణకు బాధ్యతలు అప్పగిస్తు ఉత్తర్వులు జారీ అయ్యాయి. రామగుండం సిపి చంద్రశేఖర్ రెడ్డి గురువారం నుండి నెల రోజుల పాటు సెలవుపై వెళ్తుండగా కరీంనగర్ సిపి సత్యనారాయణకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డిజిపి మహేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆదిలాబాద్ వార్త



# సన్నాహక సమావేశం

ఉట్నూర్, ప్రభాతవార్త

ఉట్నూర్ ఐటీడీఏలో ఈనెల 9న జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవంపై సన్నాహాక సమావేశం గురువారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐటీడీప ఏపీఓ భీంరావు, ఐటీడీప చైర్మన్ కనక లాక్కేరావు, జిల్లా సర్మేడి మెస్రం దుర్గు, పుర్కా బాపురావు, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మెస్రం శేషనారాయణ, ప్రధాన్ సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిడాం భీంరావు, ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు మెస్రం గోవింద్, కొట్నాక్ భారీకరావు, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షులు, గెడం నిరంజన్, నార్నూర్ మండల అధ్యక్షులు సోయంరాందాస్, ఇంద్రవెల్లి తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి మడావి దత్తు పాల్గొన్నారు.



# మత్స్యకార పారిశ్రామిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆదిలాబాద్, ప్రభాతవార్త

తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన మత్స్యకార పారిశ్రామిక సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దోస సంతోష్, కమిటీ సభ్యులుగా తోకల సంతోష్, ఎల్లుల్ల అడెల్లు, పెందూర్ లక్ష్మణ్, ఆర్ చిన్న నారాయణ, అలగేటి పురుషోత్తం, తకెళ్ల పెద్ద రాజన్న, గుమ్మల నామయ్య, గుమ్మల పెద్దన్న ఎన్నికయ్యారు. మత్స్యకార సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడు సహశక్తుల కృషి చేస్తానని, నూతన అధ్యక్షులు దోస సంతోష్ అన్నారు. అనంతరం అధ్యక్షులకు బాధ్యత పత్రాన్ని అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ జిల్లా మత్స్యకార సహకార సంఘం అధికారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రుణాలను సకాలంలో చెల్లించాలి

బోథ్,ప్రభాతవార్త

జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీలు పొందాలని బోథ్ శాఖ ఏడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్ అన్నారు. నాబార్డు వారి సౌజన్యంతో కళాజాతా బృందాల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు బోథ్ ఏడీసీసీ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది కళాజాత బృందం సభ్యులు రమేశ్, నారాయణ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# వీఆర్ఏల వినూత్న నిరసన

లక్ష్మణచందా,ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏల జేఏసి పిలుపు మేరకు 25వ తేది నుండి వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. బుధవారం వీఆర్ఏలు రోడ్లను ఊడ్చి వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం సభ్యులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

**మద్దతు పలికిన భీమ్ ఆర్మీనాయకులు..**

కుభీర్,ప్రభాతవార్త

కుభీర్ మండల కేంద్రంలో పదో రోజు వీఆర్ఏల నిరవధిక సమ్మెకు భీమ్ ఆర్మీ నాయకులు బుధవారం మద్దతు తెలిపారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వీఆర్ఏలకు పే స్కేల్ , అర్హత కల్గిన వీఆర్ఏలకు ప్రమోషన్‌లు, వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో భీమ్ ఆర్మీ నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు, ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.



## నిర్మల్‌లో భారీ వర్షం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లా కేంద్రంలో బుధవారం మధ్యాహ్నా సమయంలో భారీ వర్షం కురిసింది. ఆకాశం ఒక్కసారిగా కారు మబ్బులు కమ్ముకొని వర్షం కురవడంతో ప్రజలు ఇబ ్బందికి గురయ్యారు. గంటసేపు ఏకధాటిగా కురిసిన వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారులు ఇబ్బందులకు గురయ్యారు. వాహన చోదకులు వర్షంలో తడిసి ముద్దయ్యారు. పాఠశాల నుండి ఇంటికి తిరిగి వెళ్లే విద్యార్థులు అవస్థలు పడ్డారు. మధ్యాహ్నా సమయంలో ఒక్కసారి కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది.



## పోషకాహార లోపం నివారణకే కిట్ల పంపిణీ

ముధోల్, ప్రభాతవార్త

కిషోర బాలికల్లో పోషకాహారలోప నివారణకి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోషకాహార కిట్లను పంపిణి చేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్‌లోని డీలక్స్ ఫంక్షన్ హాల్‌లో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వరంల్యో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషోరం బాలికలకు పోషకాహార కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 11 నుండి 14 సంవత్సరాలు కలిసిగి వికలాంగు, బడి మానేసిన కిశోర బాలికలల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతిష్టాత్మకంగా కిట్లను అందిస్తున్నామని అన్నారు. ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో 43 మంది లబ్దిదారులకు కిట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కిషోర బాలికలకు హెచ్‌బి శాతాన్ని పరిక్షించి కిట్లు తీసుకున్న అనంతరం వచ్చిన హెచ్‌బిని పరిశీలించడం జరుగుతుందన్నారు. అన్ని పోషక విలువలు కలిగిన కిట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రామాల్లో పక్క అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వియజలక్ష్మి, సిడిపిఓ శ్రీమతి, ఎంపిడిఓ సురేష్‌బాబు, వైద్యులు ఆకాష్ గడ్పాలే, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు, ఎఎన్‌ఎం, ఆవా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు సదరం ధృవపత్రాలు ఇవ్వాలి

మంచిర్యాల,ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లాలోని తలసేమియా, సికిల్‌సెల్, సికిల్ తల్, హిమోఫియా వ్యాధిగ్రస్తులు తెలంగాణ ప్రభుత్వ వికలాంగుల జీవో నెంబర్ 5 తేది 2018 మే 13 ప్రకారం తలసేమియాల, సికల్‌సెల్, సికిల్‌తల్, హిమోఫిలియా వ్యాధిగ్రస్థులకు వికలాంగుల సదరం ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్‌ఎంఓ శ్రీమన్నారాయణకి జిల్లా ప్రభుత్వం ఆసుపప్రతిలో కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వెళ్లి ఆడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్‌ని కాసర్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు, కాసర్ల రంజిత్ కుమార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాయకత్వంలో తలసేమియా, సికిల్‌సెల్,సికిల్ తల్,హీమోఫిలియా వ్యాధిగ్రస్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మధూసూధన్ నాయక్ మాట్లాడుతూ జిల్లా సూపరింటెండెంట్‌తో మరియు డీఎంహెచ్‌ఓతో మాట్లాడి న్యాయం చేస్తామని అని హామీ ఇచ్చారు.



## ఈనెల 5న ఆదివాసీ దినోత్సవంపై సమావేశం

కెరమెరి, ప్రభాతవార్త

ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయుటకు ఈనెల 5న సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు రాజ్‌గోండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు సిడాం తిరుపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయుటకు కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ఆదివాసి గ్రామ పటేల్‌లు, దేవరి,రాయిసెంటర్ సర్మేడిలు, ఆదివాసి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,విద్యార్థులు, గిరిజన సంఘాల నాయకులు 11 గంటలకు ఆదివాసి భవన్‌లో ఏర్పాటు చేయనున్న సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాయిసెంటర్ సర్మేడి ఆత్రం బొజ్జిరావు, మడావి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ వార్త

## విద్యార్థుల అభ్యున్నతికి టెస్ట్

లక్ష్మణచందా,ప్రభాతవార్త



మండలంలోని ఎంపిపిఎస్ కనకాపూర్ ప్రభుత్వ వడ్యాల్ తండా పాఠశాలలో బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించడ జరుగుతుంది. మూడో తరగతి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకోవడం భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఈ సర్వేను కేటాయించిన పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతికి కై తోడ్పడుతుందని ముఖ్యఉద్దేశ్యం, కనకాపూర్ పాఠశాలలను ఎంఈఓ మధూసూదన్ పర్యవేక్షించడం జరిగింది. నేడు తెలుగు రీక్ష బేస్ లైన్ టెస్ట్ కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడం కోసం మూడో తరగతి విద్యార్థులకు తెలుగు ఆంగ్లం గణితంలో పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి సుధాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

కుభీర్, ప్రభాతవార్త

కుభీర్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో డాక్టర్ అవినాస్ పాఠశాలలోని విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వార్షకాలంలో వర్షాల ప్రభావం వల్ల వచ్చే సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులు ప్రతీ రోజు సమయానికి వేడి భోజనం తీసుకోవాలని దీంతో ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వారి ఆరోగ్యం గురించి తెలుసుకుని వారికి మందులు పంపిణి చేశారు. ప్రతీ ఒక్కరు రోజుకి విద్యార్థుల ఆరోగ్యం గురించి ఉపాధ్యాయులకు లేకి వార్డెన్‌లకు ఆరోగ్య విషయం తెలియజేయాలని విద్యార్థుల ఆరోగ్య విషయాలు ఉపాధ్యాయులు కూడా అడిగి తెలుసుకుని ఆసుపత్రికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అధికారుల తీరుపై ఎంపిటిసి అసంతృప్తి

ముధోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్‌లోని డిలక్స్ పంక్షన్‌హాల్‌లో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్స వాలు, పౌషకాహారం కిట్ల పంపిణి ప్రారంభోత్స వ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల ఎంపిటిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వేదికపైనే స్థానిక ఎంపిటిసి సభ్యుడు భూమేష్ ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావు ఫోటో బ్యాన్‌పై లేకపోవడాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు ఇప్పటికే పలుమార్లు నిర్వహించిన అధికారిక కార్యక్రమాల్లో ఎంపి ఫోటోలు ఏర్పాటు చేయకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే ఎంపిటిసిని సర్ది చెప్పారు. ఆర్డివో అధికారిని విజయలక్ష్మి సభాముఖంగా ప్రోటోకాల్ ఉల్లంగణపై క్షమాపణ చెప్పారు. మళ్లీ ఇటువంటి సంఘటన జరగకుండా చేస్తామని వెల్లడించారు. దీంతో సభ సజావుగా సాగింది.



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపిటిసి

మంచిర్యాల వార్త





# 2 కోట్ల నష్టపరిహారం చెల్లించాలి

**- హెచ్‌ఎంఎస్ నాయకులు**

నస్పూర్, ప్రభాతవార్త

వరద ప్రమాదంలో మృతి చెందిన రెస్క్యూ సభ్యుల కుటుంబాలకు రెండు కోట్ల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని హెచ్‌ఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేది నుండి 3వ తేదీ వరకు రెస్క్యూ సిబ్బంది మృతి చెందిన స్థలం నుండి చేపట్టిన పాదయాత్ర బుధవారం శ్రీరాంపూర్‌కు చేరుకుంది. నష్టపరిహారం చెల్లించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల మేనేజర్ సంజీవ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.

శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో మాట్లాడుతూ రెస్క్యూ సభ్యుల మరణానికి సింగరేణి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. సింగరేణి నిధులు, కార్మికుల ప్రాణాలు యాజమాన్యానికి, ప్రభుత్వానికి గడ్డిపోచలా కనిపిస్తున్నాయని విమర్శించారు. ఎస్సార్పీ3 గనిల మృతుల వారుసులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇస్తామని సింగరేణి డైరెక్టర్ హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందికపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జీవన్ జోయల్, కార్యదర్శి తిప్పారపు సారయ్య, కేంద్ర కార్యదర్శి గోళ్ల సత్యనారాయణ, కేంద్ర ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, అంబాల నర్సయ్య, శ్రీకాంత్, అశోక్, గౌస్, సత్తన్న, సందీప్, పెద్దన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు రక్షణ

లక్సెట్టిపేట, ప్రభాతవార్త



తల్లిపాలు బిడ్డకు రక్షణ, తల్లిపాలలో ఎన్నో శ్రేష్టమైన పోషకాలు ఉంటాయి, తల్లిపాల వారోత్సవాలలో భాగంగా లక్సెట్టిపేట పట్టణంలోని వికర్ సెక్షన్‌లో ఉన్న అంగన్‌వాడీ 7వ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ రాధిక మాట్లాడుతూ బిడ్డ పుట్టిన రోజు నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు తాగియడంతో బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే తల్లి బిడ్డకు ఎంతో శ్రేయస్కారమన్నారు. బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంసకృత్తులు, విటమిన్ ఏ సంవృద్ధిగా ఉంటాయన్నారు. పిల్లకు అస్తమా, మలబద్ధకం రాకుండా ఉంటాయని వివరించారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడి , రక్తస్రావం రాకుండా ఉంటాయని వివరించారు. . బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడికి, రక్తస్రావం తగ్గుతుందన్నారు. కొంత మంది చంటిపిల్లల తల్లులు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని అనే దానిపై అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమంలు తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆందోళన

**❈ 12 మంది విద్యార్థులకు అర్థాంతరంగా టిసిలు ఇచ్చిన ఇంచార్జి ప్రిన్సిపల్**



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

లక్సెట్టిపేట, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే కాలేజి విద్యార్థుల ఆందోళన బాటపట్టారు. అర్థాంతరంగా ఎలాంటి కారణం లేకుండా ఇంటర్ సెకండియర్ చదువుతున్న 12 మంది విద్యార్థులకు టీసీలు ఇవ్వడంతో నిరసనకు దిగారు. తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వడకుండా టీసీలు ఇచ్చి ఇంటికి వెళ్లాంటు వైస్ ప్రిన్సిపల్ స్వప్న కుమార్ కక్షపూరితంగా వ్యవహరిస్తుందంటూ కాలేజి ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు బాధితులు. ఎందుకు టీసీలు ఇస్తున్నారని అడిగితే సిల్లీ సమాధానం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, మూడ రోజుల క్రితం కరెంటు పోవడంతో విద్యార్థులు బేంజిలు బాదుతూ అల్లరి చేశారి సిల్లి రీజన్ చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నా విద్యార్థులు వైస్ ప్రిన్సిపల్ స్వప్న కుమారి వివరణ కోరే ప్రయత్నం చేయగా మీడియాకు చెప్పాల్సిన అవసరం నాకు లేదంటూ వెళ్లిపోవడం గమనార్హం.



గులాబి పువ్వు ఇస్తున్న ఇంచార్జి డిసిపి అచల్ మహాజన్,ట్రాఫిక్ సిఐ నరేష్‌కుమార్

# ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

మంచిర్యాల,ప్రభాతవార్త

రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని లక్ష్మి టాకీస్ చౌరస్తా వద్ద హెల్మెట్ ధరించిన వారికి గులాబీ పువ్వు ఇచ్చి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మంచిర్యాల ఇంచార్జి డిసిపి అచల్ మహాజన్ ఐసిఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నపడరాదన్నారు. ద్విచక్రవాహనంపై ముగ్గురు వెల్లరాదని తెలిపారు. ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద, సిగ్నల్‌ల వద్ద నిబంధనలను అతిక్రమించరాదన్నారు. మితిమీరిన వేగంతో వాహనం నడిపేవారిపై చట్టపరంగా జరిమానా విధించనున్నట్లు తెలిపారు. సీటుబెల్టు ధరించి కారు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ట్రాఫిన్ సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# పొనకల్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలం పొనకల్ గ్రామంలోని అంగన్వాడి3 కేంద్రంలో పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆగస్ట్ 1 నుండి 7 వరకు జరపనున్న తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కు భూమేష్ మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు గంటలోపే ముర్రు పాలు త్రాగించడం వలన పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. తల్లి పాలు త్రాగించడం వలన పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరిగి మంచి ఆరోగ్యంగా, బలంగా పెరుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలో పరిశుభ్రత పాటించాలి





వంటలను పరిశీలిస్తున్న ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి, విద్యార్థులతో మాట్లాడుతున్న ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి

## - ఐటిడిఏ పీఓ వరణ్‌రెడ్డి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

గిరిజన ఆశ్రమ పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. బుధవారం కాగజ్‌నగర్ కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ఈఆర్‌ఎంఆర్‌ఎస్‌లను బుధవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల మరుగుదొడ్లు వసతిగృహం వంటగది పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. వర్షాకాలం దోమలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పాఠశాల చుట్టూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. తప్పనిసరిగా పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గిరిజన పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం బోధన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి ఉప్పొంగిన సాంగ్వీ ఒర్రె

కెరమెరి,ప్రభాతవార్త



బుధవారం మండలంలోని కెరమెరి,సాంగ్వి,కేళిబి,కేళికె, లేండిగూడతో పాటు పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో సాంగ్వి, కేళిబి గ్రామాల వద్ద ఉన్న ఒర్రె ఉప్పొంగి ప్రవహించింది. మార్గ మధ్యంలో ఒర్రెపై చిన్నపాటి కల్వర్టు ఉండడంతో కల్వర్టు పై నుండి వరద నీరు ప్రవహించింది. దీంతో పరిసర గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కేళిబి గ్రామానికి చెందిన ఓ రైతు ఎద్దుల బండి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. వర్షం కురిసినప్పుడల్లా ఈ ఒర్రె ఉప్పొంగి పోవడంతో ఆయా గ్రామాల ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సిందే. ప్రభుత్వం ఈ వంతెన పై నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

# విఆర్‌ఏల సమ్మెకు కాంగ్రెస్ నాయకుల మద్దతు

నస్పూర్, ప్రభాతవార్త



గత పది రోజులుగా వీఆర్‌ఏలు కొనసాగిస్తున్న సమ్మెకు బుధవారం నస్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి సుధాకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిళ్ళ వేణు, యూత్ ప్రెసిడెంట్ సంపత్ రెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖలీద్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకి వారధిలా పనిచేసే విఆర్‌ఏ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరి కాదని, వెంటనే ప్రభుత్వం స్పందించి విఆర్‌ఏల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు.

# ఉచిత పోలీసు ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ టెస్టుకు స్పందన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త



పరీక్ష కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కోనేరుచారిటబుల్‌ట్రస్టు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ టెస్టుకు భారీ స్పందన వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. 60 రోజుల నపాటు అనుభవజ్ఞులచే బోధించిన 11 సబ్జెక్టుల నుండి 200 మార్కులకు గాను రాత పరీక్షను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. మోడల్ పరీక్ష యొక్క ప్రశ్నాపత్రాన్ని మున్సిపల్ చైర్మన్ రాచకొండ గిరీష్, పట్టణ సీఐ రవీందర్ విడుదల చేసి అభ్యర్థులకు అందజేశారు. పరీక్ష కేంద్రాన్ని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభ్యర్థులు పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలని, అభ్యర్థులకు తమ వంతుగాఅన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భిక్షపతి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పూర్ణచందర్, శిక్షణ నిర్వాహకులు దొడ్డిపట్ల రవికుమార్, రమేష్, ఉపాధ్యాలు ఏటుకూరి శ్రీనివాస్, భిక్షపతి, కొయ్యాడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# పాముకాటుత చిన్నారి బలి..

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త



పాముకాటుతో 14 నెలల చిన్నారి మృతిచెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ మండలంలోని భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్న గడంవీర్ మౌనిక గణేష్‌ల కూతురు రియా(14 నెలలు) మంచంలో పడుకోబెట్టారు. రాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో పాప ఏడవడంతో తల్లిదండ్రులు ఆమెను ఓదార్చి తిరిగి పడుకోబెట్టారు. మళ్లీ 3 గంటల ప్రాంతంలో ఆ చిన్నారి మళ్లీ ఏడవడంతో పాప దగ్గర గమనించగా పక్కన పాము ఉండడంతో కాటు వేసిందని భావించారు. దీంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చిన్నారి మృతిచెందింది. కూతురు మృతిచెందడంతో తల్లి దండ్రుల అర్థనాథాలు మిన్నంటాయి.



# రైతు బంధు అర్హులకు అందేలా చూడాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

జిల్లాలోని రైతులకు రైతుబంధు అందేలా చూడాలని జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి నూతనంగా ఎన్నుకోబడిన రైతుబందు సమితి కోఆర్డినేటర్ జగ్గాగౌడ్‌ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్పిచైర్మన్ నివాసంలో రైతు బంధు సమితి కోఆర్డినేటర్‌గా బెజ్జూర్ మండలానికి చెందిన జగ్గాగౌడ్ నియమితులైన నేపథ్యంలో జడ్పిచైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఈనెల 11న సైబర్ కాంగ్రెస్ గ్రాండ్ ఫిలానే

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

సైబర్ కాంగ్రెస్ గ్రాండ్ ఫినాలేను ఆగస్టు 11న నిర్వహించడం జరుగుతుందని ఏఎస్పి అచ్చేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఏఆర్ హెడ్‌క్వార్టర్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఆగస్టు 11న పట్టణంలోని ప్రేమలగార్డెన్‌లో మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 50 పాఠశాలల నుండి 100 మంది విద్యార్థులకు గత 10 నెలల నుండి ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో జూలై 27 నుండి 31 వరకు జరిగిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గ్రాండ్ ఫినాలే రోజున బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సఖీ కేంద్రం, బాలల సంక్షేమశాఖ, విద్యాశాఖ నుండి ప్రముఖులు పాల్గొన్నారు.



# గురుకులాలు, వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 03, ప్రభాతవార్త:** జిల్లాలోని గురుకులాలు, వసతి గృహాల్లో తాగునీటి సరఫరా, టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి జిల్లాలోని గురుకులాలు, వసతి గృహల తనిఖీ రిపోర్ట్, సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు, డ్రైడే నిర్వహణపై మండల ప్రత్యేకాదికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లు, వైద్యాదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుద్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, విద్యార్థుల జ్వరాలు, గురుకులాలు, వసతి గృహాల్లో స్టాక్, నాణ్యమైన తాజా సరుకుల సరఫరా, మిషన్ భగీరథ తాగునీరు వస్తుందా, విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు తదితర వాటిపై జిల్లా కలెక్టర్ అదికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గురుకులాలు, హస్టల్ వాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవలన్నారు. అన్ని టాయిలెట్లకు నీటి సరఫరా అయ్యేలా చూడాలని అలాగే వినియోగంలో ఉండలన్నారు. వార్డెన్ ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన బోజనం వడ్డిస్తున్నారా లేదా చూడలన్నారు. దోమల వృద్ధి లేకుండ అయిల్ బాల్‌లను వేయలన్నారు. గ్రామ పంచాయితీ సహకారం లేకుంటే తనకు వెంటనే నివేదించానలి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ మేజర్ హెల్త్ సమస్యుంటే జిల్లా, ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయలన్నారు. జిల్లాలోని అన్ని గురుకులాలు, హస్టల్ స్టాప్ అక్కడే నివాసం ఉండాలని వంద శాతం స్టాప్ హజరు ఉండాలని ఆదేశించారు. స్టాప్ ఎవరైనా ఆదేశాలను బేఖాతర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఆర్ఓ ప్లాంట్, వాటర్ హీటర్ ఉండి నిరుపయోగంగా ఉటే అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియగంలోకి తేవలన్నారు. బాత్‌రూంల డోర్‌లకు అవసరమైన మరమ్మతులు చేపట్టలన్నారు. అన్ని గురుకులాలు మస్కిటో మెషిన్‌లను సమకూర్చుకోవాలని ప్రతి ఇన్సిట్యూషన్‌కు మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా ప్రణాళికలు సిద్దం చేసి అమలు పర్చాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండ శానిటేషన్ ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ పెర్కోన్నారు. శాఖ పరంగా నిధులు వంటే వెంటనే పనులు చేపట్టాలని లేని పక్షంలో వచ్చే సోమవారం కల్లా ప్రతిపాదనలు సమర్పించి రెండు వారాల్లో పనులు పూర్తి చేయాలని సంక్షేమ అదికారులను కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, డిఈఓ రాదాకిషన్, జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్‌మోహన్‌రావు, ఎస్సీ, ఎస్టీ, బిసీ, గురుకులాల రీజనల్ కో ఆర్డినేటర్‌లు, ఇంజనీరింగ్ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లలో ఉన్న వాహనాలకు వేలం

**- రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో గల అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో అబాండెడ్, అన్‌క్లెమ్డ్ వాహనాలకు వేలం వేయనున్నట్లు రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. రెండు జిల్లాల వ్యాప్తంగా 190వాహనాలకు వేలం వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు కమీషనరేట్ పోలీసు శాఖ వెబ్‌సైట్‌ను సందర్శించాలని, లేకపోతే ట్విట్టర్‌లో వివరాలను పొందుపరిచినట్లు చెప్పారు. ఇతర వివరాలకు ఎంటి విభాగం ఆర్ఐ మధూకర్ 7901126902, ఆర్ఐ అంజన్న 9440900678లను సంప్రదించాలని సిపి సూచించారు.







# స్వాతంత్ర్య వజ్రోత్సవాలు పండుగలా నిర్వహించాలి

**- 8 నుంచి 22 వరకు**

**భారత స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలు**

**- 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలి**

**- కలెక్టర్ ఆర్వి కర్ణన్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యాన్ని సాధించుకుని 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సంధర్బంగా వేడుకల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. జిల్లా స్థాయి నుంచి మొదలుకుని గ్రామస్థాయి వరకు ఆగస్టు 8వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు వేడుకలు పండుగ వాతావరణం తలపించేలా నిర్వహించాలన్నారు. వేడుకల ఏర్పాట్లపై జిల్లా స్థాయిలో కమిటి ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా మంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. వేడుకల నిర్వహణలో ప్రముఖులందరినీ భాగస్వాము లను చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికీ 20.30 సైజులో తయారు చేసిన జాతీయ జెండాను అందించడం జరుగుతుందని, జెండాల పంపిణీ కొరకు జిల్లా నుంచి మండలం వరకు గోడౌన్లను ఏర్పాటు చేసుకుని వాటికి గోడౌన్ ఇంచార్జిలను నియమించాలని సూచించారు. 11వ తేదీలోగా పంచాయితీ, మున్సిపల్ శాఖల అధికారులు పంపిణీ పూర్తి చేయాలని, తహసీల్దార్లు కో ఆర్డినేట్ చేస్తారన్నారు. అవసరమైన చోట యువతను భాగస్వాములను చేసుకోవాలన్నారు. 13వ తేదీ నుంచి 15 తేదీ వరకు జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసేలా అధికారులు చూడాలన్నారు. టాంటాం, కరపత్రాల ద్వారా జెండాను ఏ విధంగా ఎగురవేయాలనే తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. పంపిణీ చేసిన జెండా ఇంటి పైభాగంలో , ముందు బాగంలో స్పష్టంగా కనిపించేలా ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, జివి శ్యాం ప్రసాద్‌లాల్, అడిషనల్ సిపిశ్రీనివాస్, ఎంపిడివోలు తదితరులున్నారు.



మొదటి పేజీ తరువాయి










